



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
జనవరి 30, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## 'సిమి'పై మరో ఐదేళ్లు నిషేధం

- కేంద్రం కీలక నిర్ణయం..
- చట్టవ్యతిరేక కార్యకలాపాల (నివారణ) చట్టం కింద.. సిమిపై నిషేధం
- కేంద్ర హోం మంత్రిత్వ శాఖలో 'ఎక్స్' ట్విటర్ వేదికగా వెల్లడి
- మొదటి ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో 2014లో ఉపా చట్టం కింద 'సిమి' సంస్థపై నిషేధం విధించిన విషయం తెలిసిందే.

# వైద్య సేవలకు కామన్ పాలసీ

- వైద్యారోగ్యశాఖ సమీక్షలో సీఎం రేవంత్
- కొడంగల్‌లో మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీల ఏర్పాటును పరిశీలించాలి
- బీబీనగర్ ఎయిమ్స్‌లో పూర్తిస్థాయి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చేలా చూడాలి
- తద్వారా ఉస్మానియా, నిమ్స్ ఆస్పత్రులపై భారం తగ్గుతుందని
- పెండింగ్‌లో ఉన్న ఆరోగ్య శ్రీ బిల్లులను వెంటనే విడుదలచేయండి..
- మెడికల్ కాలేజీ ఉన్న ప్రతీ చోట నర్సింగ్, పారా మెడికల్ కళాశాలలు ఉండేలా చర్యలు



హైదరాబాద్

మెడికల్ కాలేజీ ఉన్న ప్రతి చోట నర్సింగ్, పారామెడికల్ కాలేజీలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇందు కోసం కామన్ పాలసీని తీసుకురావాలని సూచించారు. సచివాలయంలో వైద్యారోగ్యశాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొడంగల్‌లో



## వాస్తవాలకు ప్రతిరూపం వార్తా మిర్రర్

### మరింతగా పాఠకుల ఆదరణ చూరగొనాలి

### టిపిసిసి కార్యదర్శి జక్కిడి ప్రభాకర్ రెడ్డి

ఎల్బీనగర్, వార్త మిర్రర్ : వాస్తవాలకు ప్రతిరూపంగా నిలుస్తున్న వార్త మిర్రర్ దినపత్రిక మరింతగా పాఠకుల ఆదరణ చూరగొనాలని టీపీసీసీ కార్యదర్శి, ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి అన్నారు. వార్త మిర్రర్ దినపత్రిక 20 24 సంవత్సరానికి ముద్రించిన క్యాలెండర్ ను ఆయన తన నివాసంలో ఎడిటర్ బద్దుల శ్రీధర్ యాదవ్, వార్త మిర్రర్ టీవీ నెట్వర్క్ ఇంచార్జ్ చిలుకూరి రాజుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జక్కిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పత్రికలు ఎప్పుడు ప్రజాపక్షమే వహించాలని, అటువంటి పత్రికలకే ప్రజలలో మనుగడ ఉంటుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన వంతు పాత్రను పోషిస్తున్న వార్త మిర్రర్ దినపత్రిక యాజమాన్యాన్ని జక్కిడి ప్రభాకర్ రెడ్డి అభినందించారు.

## 15 నెలల విరామం తర్వాత భారత్‌కు చైనా కొత్త రాయబారి

చైనాతో సరిహద్దు వివాదాల నేపథ్యంలో ప్రాధాన్యతను సంతరించుకోనున్న ఈ నియామకం

భారత్‌కు చైనా కొత్త రాయబారిగా నియమితులు కానున్న జు ఫీహాంగ్

ఫిబ్రవరి ప్రథమార్ధంలో జు ఫీహాంగ్ కొత్త బాధ్యతలు చేపడట్టే అవకాశాలు



## మోదీ మళ్లీ గెలిస్తే ఎన్నికలు ఉండవు: ఖర్గే



2024 పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్రమోదీ తిరిగి అధికారంలోకి వస్తే భారతదేశంలో ఇవే చివరి ఎన్నికలు అవుతాయని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జోస్యం చెప్పారు. ఒడిశాలోని భువనేశ్వర్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ ఏడాది సార్వత్రిక ఎన్నికల తర్వాత బీజేపీ గెలిస్తే దేశంలో నియంతృత్వ పాలన వస్తుందని హెచ్చరించారు. అప్పుడు దేశంలో ఇవే చివరి ఎన్నికలు అవుతాయన్నారు. మోదీని ఓడిస్తేనే దేశంలో ప్రజాస్వామ్యం నిలబడుతుందన్నారు. మోదీ మళ్లీ గెలిస్తే దేశ ప్రజలు వేసే చివరి ఓటు 2024 సార్వత్రిక ఎన్నికలే అవుతాయన్నారు. ప్రతి ఒక్కరికీ నోటీసులు ఇస్తున్నారని... ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఆ భయం వల్లే కొంతమంది కూటమి నుంచి... మరికొందరు పార్టీ నుంచి వెళుతున్నారన్నారు. 'ఇదే మీకు చివరి అవకాశం.. ఓటు వేయండి... దీని తర్వాత మోదీ గెలిస్తే ఓటింగ్ ఉండదు' అని వ్యాఖ్యానించారు. బీజేపీని, ఆ పార్టీ సైద్ధాంతిక సంస్థ ఆరెస్సెస్‌ను విషంగా ఖర్గే పేర్కొన్నారు.

# చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి తీగల

- త్వరలో పార్టీలో చేరిక
- ఇప్పటికే సన్నిహితులతో మంతనాలు
- మహేశ్వరం నుంచి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ ను వీడనున్న లీడర్లు
- భారీ బహిరంగ సభ లో సీఎం రేవంత్ సమక్షంలో పార్టీలో చేరికకు ముహూర్తం

( వార్త మిర్రర్ ప్రత్యేక ప్రతినిధి )



చేవెళ్ల లోక్ సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మహేశ్వరం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి బరిలో దిగనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో తీగల కృష్ణారెడ్డి రెండు రోజుల క్రితం సమావేశమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పార్టీలో చేరికపై ఇరువురి మధ్య చర్చలు జరిగినట్లు సమాచారం. త్వరలోనే తీగల కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారని ఆయన సన్నిహితులు తెలియ జేశారు . ఈ మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరికపై ఆయన తన సన్నిహితులతో సమాలోచనలు చేశారు. బి ఆర్ ఎస్ పార్టీ వీడి , కాంగ్రెస్ పార్టీలో చేరడానికి మెజారిటీ నాయకులు ఓకే చెప్పడంతో... త్వరలోనే ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరే ముహూర్తాన్ని ఖరారు చేయనున్నట్లు తెలిసింది. మహేశ్వరం నియోజకవర్గం నుంచి మొదటినుంచి తీగల వర్గంగా పేర్కొనబడిన నాయకులు బీ ఆర్ ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పుకోనున్నట్టు సమాచారం. కాంగ్రెస్ పార్టీలో చేరిక సందర్భంగా భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరాలని తీగల భావిస్తున్నట్లుగా ఆయన సన్నిహితులు తెలిపారు. గతంలోనూ బి ఆర్ ఎస్ లో చేరే సమయంలో తీగల ఇదే పద్ధతి అనుసరించారని గుర్తు చేస్తున్నారు.

### తీగల వెంట రాజకీయ పయనానికి రెడీ అయిన సరూర్ నగర్ బ్రదర్స్



బీఆర్ఎస్ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్న తీగల కృష్ణారెడ్డి వెంట రాజకీయంగా కలిసి నడవాలని సరూర్ నగర్ బ్రదర్స్ గా పేరుపొందిన బేర బాలకృష్ణ, ఆకుల అరవింద్ కుమార్ నిర్ణయించుకున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఆకుల అరవింద్ బీ ఆర్ ఎస్ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరగా, ప్రస్తుతం బీఆర్ఎస్ లోనే కొనసాగుతున్న బేర బాలకృష్ణ కూడా కాంగ్రెస్ కండువా కప్పుకుని తీగలతో రాజకీయంగా కలిసి నడవాలని తీర్మానించుకున్నారు..

# అది చదివితే తెలిసేది!



- నా ఎమ్మెల్సీ పదవిపై వివాదం సరికాదు
- మాజీ మంత్రి కేటీఆర్‌కు కోదండరాం కౌంటర్
- రాజ్యాంగంలో షరతులు అర్థమైతే తన ఎమ్మెల్సీ పదవిపై చర్చ ఉండదని వ్యాఖ్య
- జాగ్రత్తగా రాజ్యాంగం చదివితే వివాదం ఉండదన్న కోదండరాం
- రాజ్యాంగపరంగా సేవ చేసిన వాళ్లకు అవకాశం ఇస్తారని వెల్లడి
- తాను సుదీర్ఘ కాలం సేవ చేసినందువల్ల వివాదం వద్దని విజ్ఞప్తి

హైదరాబాద్

తాను సుదీర్ఘ కాలం సేవలు చేశానని.. కాబట్టి తన ఎమ్మెల్సీ పదవిపై వివాదం సరికాదని తెలంగాణ జన సమితి చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం విజ్ఞప్తి చేశారు. గవర్నర్ కోటా కింద కోదండరాంను ఎమ్మెల్సీగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిపాదించింది. ఇందుకు గవర్నర్ తమిళసై ఆమోదం తెలిపారు. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం నామినేట్ చేసిన వారిని ఆమోదించకుండా... కాంగ్రెస్ నామినేట్ చేసిన వారికి గవర్నర్ ఆమోదం

# కేటీఆర్ తన భాష మార్చుకోవాలి

- రేవంత్ రెడ్డి ఆ స్థాయి నుంచి సీఎం స్థాయికి ఎదిగారు...
- ఆయన్ని గౌరవించడం నేర్చుకో: కేటీఆర్‌కు మంత్రి కోమటిరెడ్డి సలహా
- అధికారం చేజారినా కేటీఆర్ తన అహంకారం వీడలేదని విమర్శ
- కేటీఆర్ దొంగమాటలు చెప్పి సిరిసిల్లలో గెలిచారన్న కోమటిరెడ్డి
- రేవంత్ రెడ్డి చిటికెన వేలుకు కూడా కేటీఆర్ సరిపోడని వ్యాఖ్య

యాదాద్రి భువనగిరి:

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేసీఆర్ కాలి గోటికి కూడా సరిపోడని ఎలా అంటావంటూ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మండిపడ్డారు. మంత్రి కోమటిరెడ్డి సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం గూడూరులో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లడుతూ.. కాలి గోటికి సరిపోనివాడే మిమ్మల్ని( కేసీఆర్) ఫామ్ హౌజ్ లో పెట్టాడా అని



# ఇండియా కూటమి అప్పుడే విచ్ఛిన్నమవుతోంది

-మొదటి పేజి తరువాయి

పార్టీ నేతలపైనా అహంకారంతో ఇష్టారీతిన మాట్లాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ఏ నాయకులు కూడా కేసీఆర్ కుటుంబం మాదిరి మాట్లాడరన్నారు. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తుందన్నారు. తెలంగాణలో 32 జిల్లాలకు జాతీయ రహదారులను కేంద్రం అనుసంధానం చేసిందన్నారు. కేంద్రంలో ప్రజాస్వామ్య బద్ధంగా బీజేపీ పాలన చేస్తోందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 7 లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి రాష్ట్రంపై భారం మోపిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలను ఎలా అమలు చేస్తుంది? అనేది ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఫిబ్రవరి చివరి వారంలో ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశముందన్నారు. గతంలో తెలంగాణలో ఏప్రిల్ 11వ తేదీన ఎన్నికలు జరిగాయని... ఇప్పుడు వారం అటు ఇటుగా ఉండవచ్చునని... అందరూ సిద్ధంగా ఉండాలని కేడర్‌కు పిలుపునిచ్చారు.

### ఇండియా కూటమిపై విమర్శలు

ఇండియా కూటమి అప్పుడే విచ్ఛిన్నమవుతోందని కిషన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ హయాంలో ఎన్నో కుంభకోణాలు జరిగాయని.. ఆ కుంభకోణాల వల్లే కేంద్రంలో ఆ పార్టీ అధికారానికి దూరమైందన్నారు. కాంగ్రెస్ అవినీతిపై విసిగిపోయిన ప్రజలు



బీజేపీకి పట్టం కట్టారన్నారు. మోదీ నాయకత్వంలో కరోనాను సమర్థవంతంగా ఎదుర్కొన్నామన్నారు. స్వయంగా ప్రధాని వచ్చి వ్యాక్సిన్ తయారు చేసే కంపెనీలను సందర్శించి ధైర్యం చెప్పారన్నారు. మోదీని విమర్శించే స్థాయి విపక్షాలకు లేదని మండిపడ్డారు. ఎలాంటి అవినీతి లేకుండా మోదీ పాలన సాగిస్తున్నారన్నారు. కాంగ్రెస్ హయాంలో ఈశాన్య రాష్ట్రాలలో కనీసం రోడ్లు కూడా ఉండేవి కావని.. ఇప్పుడు జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతోందన్నారు. కాగా, శక్తి వందన్ వర్క్ షాప్ కార్యక్రమంలో కేంద్రం చేపట్టిన సంక్షేమ పథకాలు, మహిళా రుణాలు, ముద్రా యోజన రుణాలపై కిషన్ రెడ్డి అవగాహన కల్పించారు.

### మోదీ తీసుకొచ్చిన నూతన విప్లవం ఇదే

పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య ను కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నరేంద్రమోదీ ప్రధాని అయ్యాక పీపుల్స్ పద్మా అవార్డులు ఇస్తున్నారని తెలిపారు. గతంలో పెద్ద పెద్ద పొజిషన్‌లో ఉన్నవారికే పద్మశ్రీ అవార్డులు వచ్చేవని అన్నారు. మొగిలయ్యాకు, మల్లేశం, సమ్మయ్య లాంటి వారికి పద్మా అవార్డులు వచ్చాయని తెలిపారు. యక్షగానం చేస్తున్న సమ్మయ్యకు ప్రధాని నరేంద్రమోదీ గుర్తించి పద్మశ్రీ అవార్డు ఇచ్చారని కిషన్ రెడ్డి తెలిపారు. నరేంద్రమోదీ తీసుకొచ్చిన నూతన విప్లవం ఇదని చెప్పారు. అనంతరం పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య మాట్లాడుతూ.. సినిమాలను తట్టుకొని కళను బతికిస్తున్నామని తెలిపారు. పద్మశ్రీ అవార్డు వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని చెప్పారు. అయోధ్యలో బాల రాముని ప్రాణప్రతిష్ఠ సందర్భంగా 5 రోజుల పాటు రామాయణ నాటకం వేసినట్లు తెలిపారు. అయోధ్య నుంచి రాగానే తనకు ఈ అవార్డు వచ్చినట్లు ప్రకటన రావడం చాలా ఆనందంగా ఉందని గడ్డం సమ్మయ్య పేర్కొన్నారు. ప్రధాని నరేంద్రమోదీ , కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, లంకల దీపాక్ రెడ్డికి గడ్డం సమ్మయ్య కృతజ్ఞతలు తెలిపారు.

# వైద్యసేవలకు కామన్ పాలసీ

-మొదటి పేజి తరువాయి

మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీల ఏర్పాటును పరిశీలించాలని అధికారులకు సూచించారు. బీబీనగర్ ఎయిమ్స్‌లో పూర్తిస్థాయి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చేలా చూడాలన్నారు. ఎయిమ్స్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు.

తద్వారా ఉస్మానియా, నిమ్స్ ఆస్పత్రులపై భారం తగ్గుతుందని చెప్పారు. ఎయిమ్స్‌ను సందర్శించి పూర్తిస్థాయి రిపోర్టు తయారు చేయాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. ఎయిమ్స్‌లో పూర్తిస్థాయి వైద్యసేవల కోసం అవసరమైతే తానే స్వయంగా కేంద్రమంత్రిని కలిసి వివరిస్తారన్నారు. ఉస్మానియా ఆసుపత్రి విస్తరణలో సమస్యలను సీఎంకు అధికారులు వివరించారు. రేపు కోర్టులో బెంచ్‌పైకి ఉస్మానియా హెరిటేజ్ భవనం ఇష్యూ.. కోర్టు డైరెక్షన్స్ ఆధారంగా ఎలా ముందుకు వెళ్లాలి అనే అంశంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నది. ఏరియాలవారీగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో కొన్నింటిని గుర్తించి వాటికి సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీ ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు. మెడికల్ కాలేజీలతో అనుసంధానంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో హౌస్ కీపింగ్ మెయింటెనెన్స్ నిర్వహణ బాధ్యత పెద్ద ఫార్మా కంపెనీలకు అప్పగించాలని సీఎం చెప్పారు.

నిర్వహణ ఖర్చు వారే భరించేలా చూడాలని.. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల్లో ఏదో ఒక ఆసుపత్రిలో దీన్ని పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించాలని అధికారులకు ఆదేశించారు. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ అమలు తీరు, నిధులకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలతో అనుసంధానంగా ఉన్న టీచింగ్ హాస్పిటల్స్, ప్రభుత్వ హాస్పిటల్స్‌కు పెండింగ్‌లో ఉన్న ఆరోగ్యశ్రీ బిల్లులు వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు. ప్రతీ నెల 15వ తేదీలోగా ప్రభుత్వ ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ బిల్లులు విధిగా



విడుదల చేయాలని, ప్రతీ మూడు నెలలకోసారి విధిగా ప్రైవేటు ఆసుపత్రుల ఆరోగ్యశ్రీ బిల్లులు విడుదల చేయాలని ఆదేశించారు.

### ఉస్మానియా విస్తరణ సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి...

ఉస్మానియా ఆసుపత్రి విస్తరణలోని సమస్యలను అధికారులు... ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లారు. ఉస్మానియాపై మంగళవారం హైకోర్టులో విచారణ ఉందని అధికారులు గుర్తు చేశారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి... కోర్టు ఆదేశాల ప్రకారం ముందుకు సాగుదామన్నారు.

ఏరియాల వారీగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలో కొన్నింటిని గుర్తించి వాటికి సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీ ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలన్న ముఖ్యమంత్రి సూచించారు. మెడికల్ కాలేజీలతో అనుసంధానంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో హౌస్ కీపింగ్ మెయింటెనెన్స్ నిర్వహణ బాధ్యత పెద్ద ఫార్మా కంపెనీలకు అప్పగించాలన్నారు. నిర్వహణ ఖర్చు వారే భరించేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులలో ఏదో ఒక ఆసుపత్రిలో దీనిని పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.

### ఆరోగ్యశ్రీ బిల్లులు విడుదల చేయాలని ఆదేశం

రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ అమలు తీరు, నిధులకు సంబంధించిన వివరాలను ముఖ్యమంత్రి... అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలతో అనుసంధానంగా ఉన్న టీచింగ్ ఆసుపత్రులు, ప్రభుత్వ ఆసుపత్రులకు పెండింగ్‌లో ఉన్న... ఆరోగ్యశ్రీ బిల్లులు వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు. ప్రతీ నెల 15వ తేదీలోగా ప్రభుత్వ ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ బిల్లులు విధిగా విడుదల చేయాలన్నారు. ప్రతీ మూడు నెలలకు ఓసారి విధిగా ప్రయివేటు ఆసుపత్రుల ఆరోగ్యశ్రీ బిల్లులు విడుదల చేయాలన్నారు.

### ఆరోగ్యశ్రీ, డిజిటల్ హెల్త్ ప్రొఫైల్‌పై సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

ఆరోగ్యశ్రీకి తెల్ల రేషన్ కార్డు తప్పనిసరి అనే నిబంధనను సడలించే అంశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం అధికారులకు సూచించారు. ఈ నిబంధన కారణంగా ఆరోగ్యశ్రీ కార్డు కోసం తెల్ల రేషన్ కార్డు తీసుకునే వారి సంఖ్య పెరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో ఈ నిబంధనను పరిశీలించాలన్నారు. ఇదే సమయంలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్‌పై ముఖ్యమంత్రి దృష్టి సారించారు. తెలంగాణలో ప్రతి ఒక్కరికి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్‌ను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డును ఒక యూనిక్ నెంబరుతో అనుసంధానం చేయాలన్నారు. అలా చేయడం వల్ల ఏదేని అత్యవసర పరిస్థితుల్లో సరైన వైద్యం అందించడానికి ఆస్కారం ఏర్పడుతుందన్నారు. హెల్త్ ప్రొఫైల్ కార్డుతో ఆరోగ్యశ్రీని అనుసంధానం చేయాలని అధికారులను ఆదేశించారు.

# రంగంలోకి సునీల్ కనుగోలు

**హైదరాబాద్ :** పార్లమెంటు ఎన్నికలపై టీ కాంగ్రెస్ వేగం పెంచింది. పార్లమెంటు నియోజవర్గాల వారిగా మంత్రులు రివ్యూలు చేస్తున్నారు. క్షేత్ర స్థాయి పరిస్థితులను బేరీజు వేస్తున్నారు. ఇక సునిల్ కనుగోలు టీం సైతం రంగంలోకి దిగింది. సీఎం, మంత్రులతో కనుగోలు బేటి అయ్యి పార్లమెంటు ఎన్నికలపై చర్చలు జరిపారు. అయితే గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన తర్వాత.. కాంగ్రెస్ ఎంపీ టికెట్లకు భారీ డిమాండ్ ఉంది. కాంగ్రెస్ టికెట్ల కోసం నేతలు పోటీలు పడుతున్నారు.నియోజవర్గాల వారీగా చూస్తే.. ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానమైన వరంగల్ టికెట్ రేసులో అద్దంకి దయాకర్, సిరిసిల్ల రాజయ్య, దొమ్మాట సాంబయ్యల పేర్లు వినిపిస్తున్నాయి. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అవకాశం చివరి నిమిషంలో చేజారిన అద్దంకి దయాకర్ వరంగల్ నుంచి దించాలని భావిస్తున్నారు. అదే సమయంలో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, సీనియర్ నేత దొమ్మాట సాంబయ్యలు టికెట్ కోసం ప్రయత్నిస్తున్నారు. ఎస్పీ గా పనిచేస్తున్న శోభన్ కుమార్ టికెట్ కోసం ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది.ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానమైన నాగర్ కర్నూల్ సీటును మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లు రవి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చారకొండ వెంకటేష్ పోటీ పడుతున్నారు. ఎస్టీ స్థానమైన ఆదిలాబాద్ నుంచి యువ నాయకులు నరేష్ జాదవ్, సేవాలాల్ రాథోడ్ పోటీ పడుతున్నారు. మరో ఎస్టీ స్థానమైన మహబూబాబాద్ టికెట్‌ను కేంద్ర మాజీ మంత్రి బలరాం నాయక్, ఎస్టీ సెల్ చైర్మన్ బెల్లయ్య నాయక్ ఆశిస్తుండగా.. పోలీస్ ఆఫీసర్ కాశీరాం నాయక్ సైతం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ద్వారా ఎంపీ టికెట్ కోసం ట్రై చేస్తున్నారు. జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దన్వంతి నాయక్ పేరు సైతం బలంగా వినిపిస్తోంది.ఖమ్మం సీటును కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి, ప్రముఖ వ్యాపార వెత్త వీ. రాజేంద్ర ప్రసాద్, మంత్రి పొంగులేటి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీ విహెచ్ ఆశిస్తున్నారు. అయితే ఇక్కడ నుంచి సోనియా గాంధీని పోటీ



చేయాలని టీపీసీసీ కోరుతుంది. ఇక హైదరాబాద్ ఎంపీ స్థానంలో ఫిరోజ్ ఖాన్, అజహరుద్దీన్ పేర్లు బలంగా వినిపస్తున్నాయి. అయితే ఎంఐఎంకి చెక్ పెట్టేందుకు పాత బస్తీలో పలుకుబడి ఉన్న ఎంబిటితో పొత్తు పెట్టుకుని టికెట్ కేటాయించే అవకాశాన్ని కాంగ్రెస్ పరిశీలస్తోంది.కరీంనగర్ టికెట్‌ను మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, బీసీ సామాజిక వర్గం నుంచి మాజీ ఎమ్మెల్సీ సంతోష్ కుమార్, మహిళా నేత నేరెళ్ల శారద ఆశిస్తున్నారు. ఎస్సీ సెగ్మెంట్ నుంచి ఎమ్మెల్యే గడ్డం వివేక్ కుమారుడు గడ్డం వంశీ, మాజీ ఎంపీ ఏ. చంద్రశేఖర్ పేర్లు వినిపిస్తున్నాయి. ఇక నిజామాబాద్ నుంచి ఆరెంజ్ ట్రావెల్స్ సునీల్ రెడ్డినిర్మాత దిల్ రాజ్ లు టికెట్ పోటీలో ఉన్నారు. కరీంనగర్ నుంచి సాధ్యం కాకపోతే..నిజామాబాద్ నుంచి బరిలో నిలవాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి యోచిస్తున్నారు. మెదక్ టికెట్ కోసం మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, మాజీ ఎంపీ విజయశాంతి ప్రయత్నిస్తున్నారు. జహీరాబాద్ టికెట్ మాజీ ఎంపీ సురేష్ షెట్కార్‌కు దాదాపు ఖరారు అయినట్లు తెలుస్తోంది. అయినప్పటికీ ఆ టికెట్ కోసం మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి సైతం ట్రై చేస్తున్నారు.మల్కాజిగిరి టికెట్ ను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు, మేడ్చల్ టికెట్ చేజారిన హరివర్ధన్ రెడ్డి ఆశిస్తున్నారు. సికింద్రాబాద్ నుంచి బరిలో నిలిచేందుకు చాలా మంది నేతలు పోటీ పడుతున్నారు. సికింద్రాబాద్ డీసీసీ ప్రసిడెంట్ అనిల్ కుమార్ యాదవ్, వ్యాపరవేత్త వేణుగోపాల్ స్వామి, ఖైరతాబాద్ డీసీసీ ప్రసిడెంట్ రోహిన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే కోదండ రెడ్డి ప్రయత్నిస్తున్నారు. చేవెళ్ల టికెట్ బీఆర్ఎస్ మాజీ మంత్రికి కేటాయించే అవకాశాలున్నట్లు ప్రచారం జరుగుతోంది. అది వర్క్ అవుట్ కాని పక్షంలో బడంగ్ పేట్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహా రెడ్డి ముందు వరుసలో నిలుస్తున్నారు.మహబూబ్ నగర్ నుంచి ఎంఎస్ఎన్ ఫార్మా అధినేత జీవన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి, మాజీ మంత్రి చిన్నా రెడ్డి కుమారుడు ఆదిత్య రెడ్డి ఎవరి ప్రయత్నాల్లో వారున్నారు. నల్గొండ నుంచి మాజీ మంత్రి జానారెడ్డి కే టికెట్ ఖరారు అయినట్లు ప్రచారం జరుగుతోంది. చివరి నిమిషంలో మార్పులు జరిగితే సుర్యాపేట టికెట్ చేజారిన పటేల్ రమేష్ రెడ్డికి టికెట్ దక్కే అవకాశాలున్నాయి.ఇక భువనగిరి టికెట్ కోసం టీపీసీసీ వైస్ ప్రసిడెంట్ చామల కిరణ్ కుమార్ రెడ్డి గట్టిగా ప్రయత్నిస్తున్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులు టికెట్ కోసం ట్రై చేస్తున్నారు. వరంగల్ డీసీసీ మాజీ అధ్యక్షుడు జంగారెడ్డి, బీసీ కోటాలో ఉన్నా కైలాష్ నేతలు సైతం టికెట్ కోసం పట్టుబడుతున్నారు. ఇలా తెలంగాణలోని అన్ని పార్లమెంటు స్థానాల కోసం కాంగ్రెస్ లో టికెట్ల పోటీ తీవ్రంగా ఉంది. ఎవరి ప్రయత్నాల్లో వారుంటే.. సునీల్ కనుగోలు సర్వేల ఆదారంగానే టికెట్లు ఖరారు చేస్తమంటున్నారు హస్తం పెద్దలు.

## మంత్రి కాగానే కోమటిరెడ్డి అధికారమదంతో ప్రవర్తిస్తున్నాడు

**సందీప్ రెడ్డి నాన్న ఉన్నప్పుడు ఆయన పేరు చెప్పి సిగరెట్లు అందించుకుంటూ బతికానవి విమర్శలు**

**రేవంత్ రెడ్డి కాళ్లు పట్టుకుని మంత్రి పదవి తెచ్చుకున్నట్లు నీ తమ్ముడే చెబుతున్నాడన్న జగదీశ్ రెడ్డి**

**ఐదుసార్లు ఎమ్మెల్యేగా చేసిన కోమటిరెడ్డి జిల్లాను ఏ మేరకు అభివృద్ధి చేశాడు? అని నిలదీత**



కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రి కాగానే అధికారమదంతో ప్రవర్తిస్తున్నారని... ఆయనకు అహంకారం పెరిగిందని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. సూర్యాపేట బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో అధికారిక కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డిపై కోమటిరెడ్డి, అతని అనుచరులు అనుచితంగా ప్రవర్తించారని ఆరోపించారు. సందీప్ రెడ్డి వాళ్ల నాన్న ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఆయన పేరు చెప్పి సిగరెట్లు అందించుకుంటూ బతికావని.. ఆ విషయం మరిచిపోయవా? అని ప్రశ్నించారు. చరిత్ర తీద్దామా? వ్యక్తిగత విమర్శలు వద్దని ఇన్ని రోజులు ఊరుకున్నామని హెచ్చరించారు. ఉద్యమం సమయంలో కిరణ్ కుమార్ రెడ్డి గెంటేస్తున్నాడని తెలిసి రాజీనామా చేసి పెద్ద త్యాగం చేశానంటూ డ్రామాలు చేశాడని ఆరోపించారు. రేవంత్ రెడ్డి కాళ్లు పట్టుకుని మంత్రి పదవి తెచ్చుకున్నావని నీ తమ్ముడే చెబుతున్నాడని విమర్శించారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా చేసిన కోమటిరెడ్డి జిల్లాను ఏ మేరకు అభివృద్ధి చేశాడు? అని ప్రశ్నించారు. దౌర్జన్యాలు చేసినవాళ్లు కాల గర్భంలో కలిసిపోయారని మండిపడ్డారు. సందీప్ ఒక్క అక్షరం కూడా తప్పు మాట్లాడలేదన్నారు. అత్యుత్సాహం ప్రదర్శించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కి విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. పథకం ప్రకారమే బీఆర్ఎస్ నాయకులపై దాడి చేస్తున్నారన్నారు.

## కేటీఆర్ తన భాష మార్చుకోవాలి



-మొదటి పేజి తరువాయి

విమర్శించారు. కేటీఆర్ తన భాష మార్చుకోవాలని హితవు పలికారు. కాలిగోటికి సరిపోని రేవంత్ రెడ్డే మిమ్మల్ని తొక్కితే ఒక్కొక్కరు 50-60 వేల ఓట్లతో ఓడిపోయారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ చేసేదే చెప్తది మీలాగా పూటకో మాట చెప్పదని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి జెడ్పీటీసీ నుంచి ఇండిపెండెంట్‌గా ఎమ్మెల్సీగా గెలిచి అంచెలంచెలుగా ఎదిగి ముఖ్యమంత్రి అయ్యాడని తెలిపారు.కేసీఆర్ యాదాద్రి నుంచి తన ఫామ్ హౌస్‌కు పోతుంటే వాసాలమర్రిలో శ్మశానాలు అడ్డంగా ఉన్నావని గ్రామాన్ని దత్త తీసుకొని వదిలేశాడని మండిపడ్డారు. ముఖ్యమంత్రిని గౌరవించడం నేర్చుకోవాలని... రేవంత్ రెడ్డి జెడ్పీటీసీ నుంచి సీఎం స్థాయికి ఎదిగారని గుర్తుంచుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మంత్రి కోమటిరెడ్డి సూచించారు. సోమవారం భువనగిరి నియోజకవర్గంలోని బీబీనగర్ మండలం కొండమడుగులో పలు అభివృద్ధి పనుల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అధికారం చేజారినా కేటీఆర్ తన అహంకారాన్ని మాత్రం వీడటం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన భాష తీరును మార్చుకోవాలని హితవు పలికారు. కేటీఆర్ దొంగ మాటలు చెప్పి సిరిసిల్లలో గెలిచారని విమర్శలు గుప్పించారు. కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు ముఖ్యమంత్రిని గౌరవించడం నేర్చుకోవాలని సూచించారు. రేవంత్ రెడ్డి ఇండిపెండెంట్ జెడ్పీటీసీ నుంచి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారని... కానీ కేటీఆర్ మాత్రం తన తండ్రి కేసీఆర్ పేరుతో దొంగమాటలు చెప్పి ఎమ్మెల్యే అయ్యారని చురక అంటించారు. రేవంత్ రెడ్డి చిటికెన వేలుకు కూడా కేటీఆర్ సరిపోడన్నారు. కేటీఆర్ అహంకారం కారణంగానే నల్గొండలో కాంగ్రెస్ అత్యధిక మెజార్టీతో... ఎక్కువ సీట్లు గెలుచుకున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే చెప్పింది చేసే పార్టీ అన్నారు. మూసీ ప్రక్షాళనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రేవంత్ రెడ్డి సీఎంగా ప్రమాణం చేసిన మూడో రోజునే మూసీ ప్రక్షాళన గురించి మాట్లాడారని... కానీ బీఆర్ఎస్ ఎప్పుడైనా మాట్లాడిందా? అని మంత్రి ప్రశ్నించారు.

## అది చదివితే తెలిసేది!..

-మొదటి పేజి తరువాయి



తెలపడంపై కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారు. ఈ క్రమంలో కోదండరాం స్పందించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ మాజీ మంత్రి తారకరామారావుకు ప్రొఫెసర్ కోదండరాం కౌంటర్ ఇచ్చారు. తనకు ఎమ్మెల్సీ దక్కడంపై కేటీఆర్ అభ్యంతరాలు వ్యక్తం చేయడంపై కోదండరాం తాజాగా మరోసారి స్పందించారు. ప్రజలకు అన్నీ తెలుసని.. తన ఎంపికపై అనవసరంగా వివాదం చేయడం సరికాదని అన్నారాయన. “రాజ్యాంగంలో షరతులు అర్థమైతే చర్చ ఉండదు. జాగ్రత్తగా రాజ్యాంగం చదివితే వివాదం ఉండదు. రాజ్యాంగ పరంగా సేవ చేసిన వాళ్లకు అవకాశం ఇస్తారు. నేను సుదీర్ఘకాలం సేవ చేశా. అనవసరంగా నా ఎంపికను వివాదం చేయడం తగదు. ప్రజలకు అన్నీ తెలుసు వారే అంచనా వేసుకుంటారు” అని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ప్రొఫెసర్ శ్రవణ్ కరెక్ట్ కాదా? కానీ ప్రొఫెసర్ కోదండరాం కరెక్టా? అని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీసిన సంగతి తెలిసిందే.

### ఎదురుచూపులు..

ఇదిలా ఉంటే.. గవర్నర్ కోటాలో ప్రొఫెసర్ కోదండరాంతో పాటు అమెర్ అలీఖాన్ ఇవాళ ప్రమాణం చేయాలనుకున్నారు. అయితే శాసన మండలికి వెళ్లిన వాళ్లకు నిరాశ ఎదురైంది. రెండు గంటలపాటు కౌన్సిల్ హాల్‌లో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కోసం వాళ్లు ఎదురు చూశారు. అయితే అయినప్పటికీ ఆయన రాలేదు. దీంతో బీఆర్ఎస్ నేతల ఒత్తిడి వల్లే గుత్తా రావడం లేదని కాంగ్రెస్ నేతలు చర్చించుకున్నారు. కాసేపయ్యాక.. రేపు మండలి చైర్మన్ అందుబాటులో ఉంటారనే సమాచారం వాళ్లకు అందడంతో వెనుదిరిగారు. రేపు ఉదయం 9గం.30 ని. ఈ ఇద్దరూ ఎమ్మెల్సీలుగా ప్రమాణం చేయనున్నారు. రాజ్యాంగంలో షరతులు అర్థమైతే తన ఎమ్మెల్సీ పదవిపై చర్చ ఉండదని సూచించారు. జాగ్రత్తగా రాజ్యాంగం చదివితే వివాదం ఉండదన్నారు. రాజ్యాంగపరంగా సేవ చేసిన వాళ్లకు అవకాశం ఇస్తారన్నారు. తాను సుదీర్ఘ కాలం సేవ చేసినందువల్ల వివాదం వద్దని కోరారు. ప్రజలకు అన్నీ తెలుసునని... వారే అన్ని అంశాలను అంచనా వేసుకుంటారని పేర్కొన్నారు.



## జాన గోపి కి "డా. బి ఆర్ అంబేద్కర్" నేషనల్ అవార్డ్

### దళిత, బహుజన ఉద్యమ కారుడది

### సేవలను గుర్తించిన బహుజన సాహిత్య అకాడమీ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 29

జగిత్యాల జిల్లారాయికల్ మండలం కిష్టం పేట్ గ్రామనికి చెందిన ప్రముఖ దళిత ఉద్యమ కారుడు, తెలంగాణా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ వార్డ్ మెంబర్స్ ఫోరమ్ వ్యవస్థాపక అధ్యక్షుడు,అంబెద్కర్ సంఘము సీనియర్ నాయకులు,మాల మహానాడు జగిత్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, జాన గోపి "డా.బి ఆర్ అంబేద్కర్" నేషనల్ అవార్డ్ - 2024 కు ఎంపికయ్యారు.ఈ ఉద్యమ కారుడి సేవలను, ఉద్యమాలను, వాటి ఫలితాలను బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ కమిటీ ఆప్ ఇండియా గుర్తించి, ఎంపిక పత్రాన్ని జారీ చేసింది. సోమవారం హైదరబాద్ లోని జాతీయ కార్యాలయంలో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో అవార్డ్ సెలక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్ అయిన బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ గారి చేతుల మీదుగా "డా.బి ఆర్ అంబెద్కర్" నేషనల్ అవార్డ్ కు ఎంపికైన పత్రాన్ని జాన గోపి కి అందజేసి, అభినందించారు. ఫిబ్రవరి 11న ఆంధ్ర ప్రదేశ్ లోని తిరుపతిలో నిర్వహించే బహుజన రైటర్స్ 7వ సౌత్ ఇండియా కాన్ఫరెన్స్ సందర్భంగా "డా. బి ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డ్" ను జాన గోపి కి అందజేయనున్నట్లు నల్లా రాధాకృష్ణ ఒక ప్రకటనలో వెల్లడించారు. అవార్డ్ సెలక్షన్ కమిటీ మెంబర్ తాల్లపెల్లి సురేందర్ గౌడ్ తో పాటు తెలంగాణ రాష్ట్ర కమిటీ సూచనలతో జానా గోపి ఉద్యమ సేవలను, వాటి ఫలితాలను పరిశీలించిన అనంతరం అవార్డ్ కు ఎంపిక చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. సౌత్ ఇండియా లోని ఆరు రాష్ట్రాలైన ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక, పుదుచ్చేరి రాష్ట్రాల నుండి సుమారుగా 600 మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్ కి హాజరు అవుతారని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ తో పాటు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యం.యం. గౌతమ్, రాష్ట్ర కో - ఆర్డినేటర్ హనుమాండ్ల విష్ణు తదితరులు పాల్గొన్నారు.



## మానసిక ధృఢత్వాన్ని కలిగిఉండాలి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 29

విద్యార్థులు శారీరక దృఢత్వంతో పాటు మానసిక దృఢత్వాన్ని కలిగిఉండాలని ఎస్సై అజయ్ అన్నారు. మంచిర్యాల పట్టణంలో పద్మనాయక పంక్షన్ హాల్ లో 1వ కుంగ్ ఫు ఓపెన్ అల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్ షిప్ గ్రాండ్ మాస్టర్ కంటేశ్వర్, అసిస్టెంట్ గ్రాండ్ మాస్టర్ హరికృష్ణ, ఆర్గనైజర్ నాగలక్ష్మి సారీస్, మాస్టర్ మోహన్ ఆధ్వర్యంలో జరిగాయి. ఇందులో రాయికల్ పట్టణానికి చెందిన కరాటే మాస్టర్ కనుక ప్రభాకర్, ప్రవీణ్ వద్ద శిక్షణ పొందిన కండ్లపల్లి శశాంక్, గంగాధరి హన్సిత్, ఇంద్రాల చైత్రిక, వేల్పుల ప్రహర్షిత, యశోద సాహిత్యలు బంగారు పతకాలు, వేల్పుల సాత్విక్, దేవ లాస్యప్రియలు కాంస్య పతకాలు సాధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సోమవారం రాయికల్ ఎస్సై అజయ్ అభినందించి పతకాలు, ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## తోటపల్లి గ్రామంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

### ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ప్రారంభించిన

### సర్పంచ్ బోయినపల్లి నర్సింగ రావు

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి జనవరి 29సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం తోటపల్లి గ్రామ సర్పంచ్ ప్రత్యేక చొరవతో ప్రపంచ స్థాయిలో గొప్ప గుర్తింపు ఉన్న ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్యులు ఉచిత నేత్ర వైద్య శిబిరన్ని ప్రారంభించారు.ఈ సందర్బంగా సర్పంచ్ బోయినపల్లి నర్సింగరావు మాట్లాడుతూ తోటపల్లి గ్రామంలో చాలా వరకు ఉచిత వైద్య శిబిరలు ఏర్పాటు చేశామని కానీ,ఉచిత నేత్ర శిబిరన్ని మొట్ట మొదటి సారిగా గ్రామానికి తీసుకువచ్చానని అదికూడా ప్రపంచ స్థాయిలో గుర్తింపు ఉన్న ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి లాంటి వారిచే ఇట్టి శిబిరన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంది.అని అన్నారు.అనంతరం వైద్యులు మాట్లాడుతూ అవసరమైన వారికి ఉచితంగా మందులు, ఏదైనా కంటికి సంబంధించిన ప్రాబ్లమ్స్ ఉంటే ఆపరేషన్ కి కూడా హైదరాబాద్ లో పూర్తి ఉచితంగా అందిస్తామని వాటికి కావాల్సిన సౌకర్యాలు కూడా చేస్తామని గ్రామ ప్రజలందరూ ఇట్టి అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎంబరి మమత సతీష్, ఎంపిటిసి నల్లగొండ లక్ష్మి నర్సయ్య,వార్డు సభ్యులు ఉట్ల వెంకటస్వామి, రేవోజు శ్రీను, పోలవేణి రాములు,సొల్లు స్వర్ణలత సంపత్,వైద్యులు,గ్రామ ప్రజలు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో పత్రికల పాత్ర కీలకం

వార్త మిర్రర్ తెలుగు దినపత్రిక 2024 క్యాలెండర్ ను ఆవిష్కరించిన.

తుక్కుగూడ మున్సిపల్ చేర్మెన్ కాంటేకార్ మధుమోహన్



మహేశ్వరం వార్త మిర్రర్ ప్రతినిధి జనవరి 29 : వార్త మిర్రర్ తెలుగు దినపత్రిక 2024 నూతన క్యాలెండర్ ను తుక్కుగూడ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చేర్మెన్ కాంటేకార్ మధుమోహన్ ఆవిష్కరించడం జరిగినది.ఈ సందర్భంగా చేర్మెన్ కాంటేకార్ మధుమోహన్ మాట్లాడుతూ ప్రతి సమస్యను ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ అధికారులకు తెలియపరుస్తూ ఆ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న వార్త మిర్రర్ దినపత్రిక సేవలని కొనియాడారు.! "వాస్తవాలకు ప్రతిరూపం" అనే నినాదంతో పాఠకులకు ఆదరాభిమానాలతో ముందుకెళ్తున్న వార్త మిర్రర్ తెలుగు దినపత్రిక సేవలు అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్త మిర్రర్ దినపత్రిక మహేశ్వరం ప్రతినిధి మోదిని సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## అయోధ్య సైకిల్ యాత్రికులకు సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 29రాయికల్ పట్టణానికి చెందిన గుండేటి మాధవ్, నల్లూరి వరుణ్ అను యువకులుశ్రీ అయోధ్య శ్రీ బాల రాముని దర్శనార్థం తేదీ:14:01:2024 నాడు సైకిల్ యాత్ర చేపట్టగా శ్రీ బాల రాముడిని అయోధ్యను సందర్శించి దర్శనం చేసుకుని తేదీ 29:01:2024 రాయికల్ పట్టణానికి చేరుకున్నారు..ఇరువురికి పట్టణ హిందూ ధర్మ వాదులు లింగ శ్రీనివాస్,సామల సతీష్, లు సన్మానం చేశారుగత 500సంవత్సరాల హిందువుల పోరాటం అయోధ్య ఆలయ ప్రతిష్టతో హిందువుల అందరి ఆకాంక్ష నెరవేరింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కల్లెడ ధర్మపురి, జాతీయ వాది ఎనుగందుల రమేష్,అర్ ఎస్ ఎస్ గో ప్రచార ప్రముఖ్ గన్నవరం గంగాధర్,ధర్మా జాగరణ సమితి మండల విభాగ్ తిరుకోవేల సురేందర్, పల్లికోండ నరేష్, చింత శివకుమార్, చంద సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునః ప్రారంభంపై నూతన కమిటీ ఏర్పాటు

### కమిటీ సభ్యుడిగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

### సంతోషం వ్యక్తం చేస్తున్న చక్కెర రైతులు



వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి: జనవరి 29:

నిజాం చక్కెర ఫ్యాక్టరీ పునః ప్రారంభంపై సిఫారసులు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసింది నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునః ప్రారంభించేందుకు అవసరమైన సిఫార్సులు చేసేందుకు పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చైర్మన్ గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించి గా నూతన కమిటీ సభ్యుడిగా కమిటీ లో మాజీమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డినీ నియమిస్తూ రాష్ట్ర పరిశ్రమల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునః ప్రారంభంపై ఈ నెల 25 న జగిత్యాల జిల్లా కేంద్రంలో పరిశ్రమల శాఖ మంత్రి అధ్వర్యంలో జిల్లా స్థాయి అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ నిజాం షుగర్ ఫ్యాక్టరీ ని పునః ప్రారంభిస్తే చక్కర సాగు రైతులకు రవాణా భారం తగ్గి గిట్టుబాటు అవుతుందని ఫ్యాక్టరీ ప్రారంబించేలా చర్యలు చేపట్టాలని కోరారు జీవన్ రెడ్డి సిపారసులను పరిగణలోనికి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునః ప్రారంభించేందుకు అవసరమైన సిఫార్సులు చేసేందుకు ఏర్పాటు చేసిన ప్రభుత్వ కమిటీలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని నియమించడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న చెరుకు రైతులకు కమిటీ ఏర్పాటుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని రైతులు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునఃప్రారంభ కమిటీనిజాం షుగర్ ఫ్యాక్టరీ పునఃప్రారంభ సిపారసుల చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు చైర్మన్ గా 10 మందితో ప్రభుత్వం ఆధ్వర్యంలో పరిశ్రమల శాఖ కమిటీ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది కో చైర్మన్ గా వైద్య ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సభ్యులుగా పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి బోధన్ మెదక్ ఎమ్మెల్యేలు పి సుదర్శన్ రెడ్డి,రోహిత్ రావు మాజీ ఎమ్మెల్యే చంద్రశేఖర్ ఆర్థిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వ్యవసాయ శాఖ సెక్రెటరీ నిజాం షుగర్ ఫ్యాక్టరీ డైరెక్టర్ కమిషనర్ మేనేజింగ్ డైరెక్టర్ లను నియమించింది



## విద్యార్థులు ఆర్థిక క్రమశిక్షణ అలవరుచుకోవాలి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 29

విద్యార్థులు ఆర్థిక క్రమశిక్షణ అలవరుచుకోవాలని యూనియన్ బ్యాంక్ ఇటిక్యాల బ్రాంచి మేనేజర్ పి.రవి అన్నారు.రాయికల్ మండలం ఇటిక్యాల ఉన్నత పాఠశాల విద్యార్థులు క్షేత్ర సందర్శన లో భాగంగా సోమవారం యూనియన్ బ్యాంక్ ను సందర్శించారు.బ్యాంక్ లో జరుగు కార్యకలాపాల వివరాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు బ్యాంకు ఖాతా పుస్తకాలు అందజేశారు. విజ్ఞాన విహార యాత్ర లో మిగిలిన కొంత నగదును ఆయా విద్యార్థుల ఖాతాలో జమచేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్ సదాశివ్ ఉపాధ్యాయులు గాజెంగి రాజేశం, చెరుకు మహేశ్వర శర్మ, ఎద్దండి రమేష్, ఖాజా జియావోద్దీన్, వి.సంపత్ కుమార్, బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ వి.రంజిత్ కుమార్, క్యాషియర్ టి.రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకుల పంపిణీ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 29

రాయికల్ పట్టణానికి చెందిన యువ న్యాయవాదులు అల్లే పురుషోత్తం వనితల కుమారుడు విశ్వవాక్ సేన్ పుట్టినరోజు పురస్కరించుకొని వడ్డే లింగాపూర్ (లోక్యా నాయక్ తండా) గ్రామంలో గల ఓ నిరుపేద వృద్ధురాలు కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకల పేరా వేలాది రూపాయలు ఖర్చు చేసే బదులు వాటిలో కొంతవరకు అవసరం ఉన్నవారికి సహాయం చేస్తే వారి కడుపు నిండుతుందని ఈ దిశగా యువతరం ఆలోచించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా దిశా కమిటీ జిల్లా సభ్యులు భూక్య గంగాధర్ నాయక్, నాయకులు చింతకుంట సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కవ్వంపల్లి

## సత్యనారాయణ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం

### బెజ్జంకి మండల బాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్

### బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిది జనవరి 29మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ,పైన మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్,నిన్నటి రోజున మైలారం గ్రామంలో ప్రెస్ మీట్ పెట్టి అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,బెజ్జంకి మండలం అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుండి వస్తున్న ఆదరణను వోరువలేక కాంగ్రెస్ పార్టీ పైన,ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పైన బురద చల్లే ప్రయత్నం ఇప్పటికైనా మానుకోవాలని తెలియజేసారు.ఈకార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు గూడెల్లి శ్రీకాంత్,ఎస్సి సెల్ అధ్యక్షులు రాములు,యూత్ అధ్యక్షులు మహంకాళి ప్రవీణ్,వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కర వేణి పోశయ్య, టౌన్ ప్రెసిడెంట్ రాజు,కాంగ్రెస్ పార్టీ నాయకులుతదితరులు పాల్గొన్నారు.



## జగిత్యాలలో ఇంటర్ స్పాట్

## వాల్యుయేషన్ సెంటర్ ను ఏర్పాటు చేయాలి

### ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి లెక్చరర్లవినతి

వార్త మిర్రర్ జగిత్యాల జిల్లా ప్రతినిధి

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల మూల్యాంకన కేంద్రాన్ని జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు నూతన జిల్లాలు ఏర్పడ్డాక పలు జిల్లాలలో ఇంటర్మీడియట్ స్పాట్ వాల్యూయేషన్ సెంటర్లను ఏర్పాటు చేశారని జగిత్యాలలో ఏర్పాటు ఏర్పాటు చేయకపోవడంతో మూల్యాంకన విధులు నిర్వహించే అధ్యాపకులు కరీంనగర్ కు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలతో పాటు ఎస్కేఎన్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మూల్యాంకన కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన వసతులు ఉన్నాయని ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువచ్చారు ఇంటర్ బోర్డు కమిషనర్ దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి స్పాట్ వాల్యుయేషన్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అధ్యాపకులకు హామీ ఇచ్చారు కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కొట్టాల తిరుపతిరెడ్డి ప్రధాన కార్యదర్శి అత్తినేని శ్రీనివాస్ కోశాధికారి సిహెచ్ జైపాల్ రెడ్డి స్టేట్ కౌన్సిలర్ కే శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు బి శ్రీహరి మహిళా కార్యదర్శి ఎం శ్రీలత అధ్యాపకులు పి.శ్రీధర్ ఎస్ సునీత విశిల్ప పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారంలో పత్రికల పాత్ర కీలకం



వార్త మిర్రర్ తెలుగు దినపత్రిక 2024 క్యాలెండర్ ను ఆవిష్కరించిన

తుక్కుగూడ మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ జల్లల లక్మయ్య మహేశ్వరం వార్త మిర్రర్ ప్రతినిధి జనవరి 29 : వార్త మిర్రర్ తెలుగు దినపత్రిక 2024 నూతన క్యాలెండర్ ను తుక్కుగూడ మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ జల్లల లక్మయ్య ఆవిష్కరించడం జరిగినది.ఈ సందర్భంగా తుక్కుగూడ మున్సిపల్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ జల్లల లక్మయ్యా మాట్లాడుతూ ప్రతి సమస్యను ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ అధికారులకు తెలియపరుస్తూ ఆ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న వార్త మిర్రర్ దినపత్రిక సేవలని కొనియాడారు.! "వాస్తవాలకు ప్రతిరూపం" అనే నినాదంతో పాఠకులకు ఆదరాభిమానాలతో ముందుకెళ్తున్న వార్త మిర్రర్ తెలుగు దినపత్రిక సేవలు అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్త మిర్రర్ దినపత్రిక మహేశ్వరం ప్రతినిధి మోదిని సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఎక్వాయిపల్లి లో స్మశాన

## వాటికను ప్రారంభించిన జెడ్పిటిసి దశరథ్ నాయక్

వార్త మిర్రర్ కడ్తాల్ రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలంలోని ఎక్వాయిపల్లి గ్రామంలో స్మశాన వాటికను గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కేసీఆర్ ప్రభుత్వం ప్రతి గ్రామంలో స్మశానవాటికలను నిర్మించిందని తెలిపారు. అనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో మధ్యాహ్నం భోజన పథకం సంబంధించిన వంటగదిని పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందుతుందని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతు కోఆర్డినేటర్ జోగు వీరయ్య ఎంపీటీసీ పాలకూర్ల ఉమాపతి సర్పంచ్ సుగుణ సాయిలు వార్డు సభ్యులు బిక్షపతి వెంకటేష్ చంద్రయ్య చోటే నాయకులు తదితరులు పాల్గొన్నారు



## ట్రాన్స్ఫర్ అయిన సిఐ ముణి ని సన్మానించిన మహేశ్వరం ముస్లిం మైనారిటీ నాయకులు

మహేశ్వరం ప్రతినిధి వార్త మిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గ కేంద్ర స్టేషన్ హౌస్ ఆఫీసర్ సిఐముని ట్రాన్స్ఫర్ అయినందున సన్మానం చేయడం జరిగింది మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ నియోజకవర్గ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ సమీర్,మహేశ్వరం మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా,చిన్న తుప్పుర గ్రామ దర్గా కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ గయాసుద్దీన్,అమీర్పేట్ గ్రామ ముస్లిం యువజన సంఘం అధ్యక్షుడు మమ్మద్ వాజిద్ పాల్గొనడం జరిగింది.



## నూతన మహేశ్వరం సీఐ హెచ్ వెంకటేశ్వర్లు ని సన్మానించిన మహేశ్వరం ముస్లిం మైనారిటీ నాయకులు

మహేశ్వరం ప్రతినిధి వార్త మిర్రర్ జనవరి 29 : సోమవారం రోజున మహేశ్వరం నియోజకవర్గ కేంద్ర నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్ సిఐ హెచ్ వెంకటేశ్వర్లు గారిని సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ నియోజకవర్గ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ సమీర్,మహేశ్వరం మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా,చిన్న తుప్పుర గ్రామ దర్గా కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ గయాసుద్దీన్,అమీర్పేట్ గ్రామ ముస్లిం యువజన సంఘం అధ్యక్షుడు మమ్మద్ వాజిద్ పాల్గొనడం జరిగింది.



## ఎమ్మెల్సీగా ఎన్నికైన ప్రొ.కోదండరామ్ సార్ కు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి

### రజకుల ఎస్సీ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని ప్రొఫెసర్ ను కోరిన - బేగంపేట నర్సింహ

### ఇందిరాగాంధీ తీసుకొచ్చిన ఆర్డినెన్సును తిరిగి కాంగ్రెస్ పార్టీ అమలుచేసే విధంగా చూడాలని విజ్ఞప్తి- బి.వెంకటయ్య

హైదరాబాద్, వార్త మిర్రర్ : హైదరాబాద్ తార్నాక తెలంగాణ మలిదశ ఉద్యమ జేఏసీ చైర్మన్ ,తెలంగాణ జన సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు , ఉస్మానియా విశ్వవిద్యాలయ రిటైర్డ్ ప్రొఫెసర్ కోదండరామ్ సార్ ని కాంగ్రెస్ పార్టీ గుర్తించి గవర్నర్ కోటలో ఎమ్మెల్సీ ఇచ్చి గౌరవించినందుకు కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు. అదేవిధంగా కోదండరామ్ సార్ ఎమ్మెల్సీగా ఎన్నికైన శుభ సందర్భంగా వారి నివాసంలో సోమవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన టీజేఎస్ సనత్నగర్ కన్వీనర్ గాజుల మహేందర్, రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక,తెలంగాణ జన సమితి బేగంపేట డివిజన్ అధ్యక్షులు మరియు తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి యూత్ ప్రధాన కార్యదర్శి బేగంపేట నర్సింహ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్,రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బాచుపూర్ వెంకటయ్య,చిక్కల సునీల్ అదిలాబాద్,శ్రీకర్. ఈసందర్భంగా రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి బేగంపేట నర్సింహ మాట్లాడుతూ దేశంలోని 17 రాష్ట్రాల రజకులు ఎస్సీ రిజర్వేషన్ అనుభవిస్తున్నాయంటే కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ తీసుకొచ్చిన 56/1984 ఆర్డినెన్స్ పుణ్యమాని వారన్నారు.ఆ ఆర్డినెన్స్ వల్లా 17 రాష్ట్రాల రజక కులస్తులు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఎంతో అబివృద్ధి సాదించారని ఓబీసీలుగా ఉన్న మిగతా రాష్ట్రాలు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్లు ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. 2016 సం.లో రేవంత్ రెడ్డి కోడంగల్ ఎమ్మెల్యేగా తెలుగు దేశం పార్టీ సభపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానించి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని స్పీకర్ స్థానంలో ఉన్న సిరికొండ మధుసూదనాచారి ని కోరడం జరిగింది.స్పీకర్ వెంటనే సభపక్ష నాయకుడైన ముఖ్యమంత్రి కేసీఆర్ కి సూచించడం జరిగింది.తరువాత రేవంత్ రెడ్డి మల్కాజిగిరి ఎంపీ గా ఉన్న సమయంలో పార్లమెంట్ లో రజకుల ఎస్సీ రిజర్వేషన్ అంశంపై పార్లమెంట్ లో క్వశ్చన్ అవర్ లో చర్చించడం జరిగింది కావున ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో ఉన్న మా రజకుల పక్షపాతి ఐన రేవంత్ రెడ్డి రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని తమరిద్వార విజ్ఞప్తి చేస్తున్నాం. శాసన మండలిలో రజకుల ఎస్సీ జాబితాలో చేర్చాలనే అంశాన్ని చర్చించాలని తమరికి విజ్ఞప్తి చేస్తున్నాం.ఈసందర్భంగా ప్రొ.కోదండరామ్ సార్ మాట్లాడుతూ మీ అంశాలన్నింటిని పెద్దల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు కు మరకత సోమేశ్వర ఆలయానికి ఆహ్వానించిన దయాకర్ రాజు



శంకర్‌పల్లి: జనవరి 29: (వార్త మిర్రర్ న్యూస్): శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11 వ శతాబ్దానికి చెందిన మరకత సోమేశ్వర ఆలయానికి ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును ఆల్ ఇండియా ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు సోమవారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దయాకర్ రాజు మాట్లాడుతూ అతి త్వరలో మరకత శివాలయంలో పూజలు, అభిషేకాలు చేసుకొని, స్వామివారి ఆశీస్సులు తప్పకుండా తీసుకుంటానని మంత్రి తెలిపారని పేర్కొన్నారు.

## సెకండ్ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ 2024 విభాగంలో మహేశ్వరం మోడల్ స్కూల్ విద్యార్థి ఎం విక్రమ్ బంగారు మెడల్ సాధించడం హర్షనీయం

### మహేశ్వరం మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ధనుంజయ్



మహేశ్వరం వార్త మిర్రర్ ప్రతినిధి జనవరి 29 : హైదరాబాద్ ఇండోర్ స్టేడియం సరూర్ నగర్ లో "వరల్డ్ నకయమ షోటోకన్ అసోషియేషన్ సంస్థ" నిర్వహించిన రెండవ అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ 2024" (అండర్ 14- 42 కేజీల విభాగంలో) మహేశ్వరం మోడల్ స్కూల్ కి చెందిన 9వ తరగతి చదువుతున్న ఎం విక్రం మొదటి స్థానాన్ని కైవసం చేసుకోవడం జరిగింది.మొదటి రౌండ్ లో నేపాల్ కి చెందిన ప్రత్యర్థి తో తలపడి గెలవగా, రెండవ రౌండ్ లో దుబాయ్ కి చెందిన ప్రత్యర్థితో తలపడి మొదటి స్థానాన్ని కైవసం చేసుకోవడం జరిగింది.మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బి.ధనుంజయ్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు అలాగే భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.




## ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులు పత్రికలే

వార్త మిర్రర్ తెలుగు దినపత్రిక 2024 క్యాలెండర్ ను ఆవిష్కరించిన.!మహేశ్వరం జోన్ ఏసిపి బి శ్రీనివాస్ మహేశ్వరం వార్త మిర్రర్ ప్రతినిధి జనవరి 29 : వార్త మిర్రర్ తెలుగు దినపత్రిక 2024 నూతన క్యాలెండర్ ను మహేశ్వరం జోన్ డిసిపి కార్యాలయంలో ఏసిపి బి శ్రీనివాస్ ఆవిష్కరించడం జరిగినది.ఈ సందర్భంగా మహేశ్వరం ఏసిపి బి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సమస్యను ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ అధికారులకు తెలియపరుస్తూ ఆ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న వార్త మిర్రర్ దినపత్రిక సేవలని కొనియాడారు.! "వాస్తవాలకు ప్రతిరూపం" అనే నినాదంతో పాఠకులకు ఆదరాభిమానాలతో ముందుకెళ్తున్న వార్త మిర్రర్ తెలుగు దినపత్రిక సేవలు అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్త మిర్రర్ దినపత్రిక మహేశ్వరం ప్రతినిధి మోదిని సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## శంకర్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలుగా నాగమణి

శంకర్‌పల్లి: జనవరి 29: (వార్త మిర్రర్ న్యూస్): శంకర్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలిగా గోపులారం గ్రామానికి చెందిన నాగమణి నియామకం అయ్యారు. సోమవారం రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ జ్యోతి భీమ్ భరత్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నాగమణికి నియామక పత్రాన్ని అందజేశారు. వైస్ ప్రెసిడెంట్ గా సుశీల, జనరల్ సెక్రెటరీగా ప్రత్యూష రెడ్డి, రేణుక ను నియమించారు. మునిసిపల్ అధ్యక్షులుగా సింధుజ, వైస్ ప్రెసిడెంట్ గా అమృత, రాములమ్మ, అమృత, పుష్పమ్మ లను నియమించారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ నా యొక్క పనిని గుర్తించి నన్ను మండల మహిళా అధ్యక్షురాలుగా నియమించినందుకు నా పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం పనిచేస్తూ ప్రజా వ్యతిరేక విధానాల పైన మహిళా హక్కుల కోసం పనిచేస్తూ రాబోవు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం చేకూరే విధంగా కష్టపడి పని చేస్తానని అన్నారు. నా యొక్క నియామకానికి సహకరించిన నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. జ్యోతి బీమ్ భరత్ మాట్లాడుతూ రానున్న ఎంపీ ఎన్నికలలో పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలని కోరారు. పార్టీ కొరకు ప్రతి ఒక్కరు కష్టపడాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు రవీందర్ రెడ్డి, ఎజాస్, ప్రసాద్, నసిరుద్దీన్, శంకర్, మహబూబ్ హుస్సేన్, శశికాంత్, మల్లికార్జున్, ప్రశాంత్, శ్రీకాంత్, ఉన్నారు.



## ఎన్నికల్లో ముడొవ సారి భారీ మెజారిటీతో గెలిపించిన మహేశ్వరం నియోజకవర్గ ప్రజల గొంతుకగా ఉంటా...ప్రజలు ఉంచిన బాధ్యతను నెరవేరుస్తా

### మీర్ పేట్ మున్సిపల్ పరిది ఎస్ వై ఆర్ గార్డెన్లో జరిగిన విజయోత్సవ సభలో పాల్గొన్న మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ ప్రతినిధి జనవరి 29 : మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని ఆర్ కె పురం ఖిలా మైసమ్మ దేవాలయం, కర్మాన్ ఘాట్ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ విద్యా శాఖ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.అనంతరం మీర్పేట్ మున్సిపల్ ఎస్ వై ఆర్ గార్డెన్లో జరిగిన విజయోత్సవ సభలో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఈ ప్రాంతంలో జరిగిన అభివృద్ధిను చూసి గెలిపించిన ప్రజలందరికీ మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. రానున్నది ఎన్నికల కాలమని, అన్ని ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. నన్ను గెలిపించిన ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తానని పేర్కొన్నారు.ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో, కాలనీ,బస్తీల్లో పర్యటిస్తానని,ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం అవుతానన్నారు. నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ముందుకెళ్తానని,అందరికీ అండగా ఉంటానన్నారు.తన గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,కార్యకర్తలు, అభిమానులు,కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, సబితా ఇంద్రారెడ్డి ని ఘనంగా సన్మానించారు. వారందరికీ సబితమ్మ ధన్యవాదాలు తెలిపారు.తన గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్డ వారికి,ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరికీ అందుబాటులో ఉండి సేవ చేస్తానన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతన్నారు.ఈ కార్యక్రమంలో నియోజక ర్గములోని మహేశ్వరం,కందుకూరు మండలాల,జల్ పల్లి,తుక్కుగూడ మునిసిపాలిటీల,బగ్ పేట్, మీర్ పేట్ కార్పొరేషన్ల,సరూర్ నగర్, ఆర్కే పురం డివిజన్ల బిఆర్ఎస్ శ్రేణులు ,ప్రజాప్రతినిధులు, నాయకులు,అనుబంధ సంఘాల నేతలు, ప్రజలు పాల్గొన్నారు



## రోడ్డును బాగు చేయండి మహాప్రభో

శంకర్‌పల్లి: జనవరి 29: (వార్త మిర్రర్ న్యూస్): ప్రభుత్వ అధికారులు చేయాల్సిన పని యువకులు చేస్తున్నారు. శంకర్‌పల్లి మండల పరిధిలోని పర్వేద గ్రామ శివారు మూలమలుపు దగ్గర తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. తరచూ ఈ రోడ్డుపై కంకర టిప్పర్ లు తిరుగుతుండడంతో లారీలో నుండి కంకర రోడ్డుపై పడడంతో రెండు రోజులుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. అది చూసిన పర్వేద గ్రామ యువకుడు రవీందర్ చూడలేక సోమవారం చీపురుతో శుభపరిచాడు. ప్రభుత్వంకి ఎన్నోసార్లు మొరపెట్టుకున్నా.. రోడ్డు బాగు చేయమని అడిగిన.. రోడ్ల భవనాల శాఖ ఆర్ అండ్ బి అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎవరు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. వెంటనే స్పందించాలని, ప్రభుత్వ అధికారులను నాయకులను రవీందర్ కోరుతున్నాడు.



## పోలీస్ గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ చందనా దీప్తి

### చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు

### బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలి

మిర్యాలగూడ, జనవరి:-29 ( వార్త మిర్రర్) నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 30 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ రోజు వచ్చిన పిర్యాదుల లో భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని అన్నారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.



## పేకాట స్థావరం పై పోలీసుల దాడు లు

### పట్టుబడ్డ నలుగురు వక్తులు

### వారి వద్ద 55,179 రూపాయలు నగదు

### టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమేష్

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిది జనవరి 29

సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెల్కటూర్ గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు కలిసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమేష్, సిబ్బందితో కలసి వెళ్లి రైడ్ చేసి 04 గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 55,179 రూపాయలు, 03 మోటార్ సైకిళ్ళు 04 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని త్రీ టౌన్ పోలీసులకు అప్పగించగా వారు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమేష్ మాట్లాడుతూ పట్టణాలలో గ్రామాలలో,ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో లేదా బహిరంగ ప్రదేశంలో పేకాట,జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే డయల్ 100, లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ నెంబర్ 8712661446, కు సమాచారం అందించాలని సూచించారు. పేకాట, జూదం, వంటి చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమాచార అందించిన వ్యక్తుల యొక్క పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.



## ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడవాలి: జ్యోతి భీమ్ భరత్

శంకర్‌పల్లి: జనవరి 29: (వార్త మిర్రర్ న్యూస్): ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడవాలని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పామెన జ్యోతి భీమ్ భరత్ అన్నారు. సోమవారం శంకర్‌పల్లి మండల పరిధి సంకేపల్లి గ్రామంలో జరిగిన బోనాల పండుగకు ముఖ్య అతిథిగా జ్యోతి హాజరయ్యారు. జ్యోతి స్వయంగా అమ్మవారి బోనమెత్తుకొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఒక్కరికి శుభాలు చేకూరాలని అమ్మవారిని కోరినట్లు జ్యోతి తెలిపారు. గ్రామస్తులు జ్యోతిని శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పెంటయ్య, ఎజాస్, రవీందర్, లక్ష్మణ్, మండల నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

# మిర్యాలగూడ లయన్స్ కంటి ఆసుపత్రికీ ఇంటర్నేషనల్ గుర్తింపు

మిర్యాలగూడ, జనవరి 29:- (వార్త మిర్రర్) నల్గొండ జిల్లాలోని మిర్యాలగూడ పట్టణంలో జూన్ 2017 లో టి.కె.వి రంగాచార్యులు రంగనాయకమ్మ లయన్స్ ఐ హాస్పిటల్ ను ఏర్పాటుచేసి అభాగ్యులకు, నిరుపేదలకు అండగా ఉంటూ 42,000 మందికి కంటి పరీక్షలు చేయడంతో పాటు 3,857 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లను చేసి కంటి వెలుగులు ప్రసాదించినందుకుగాను లయన్స్ ఇంటర్నేషనల్ లో మిర్యాలగూడ లయన్స్ ఐ హాస్పిటల్ కు గుర్తింపు లభించిందని లయన్స్ ఐ హాస్పటల్ ప్రధాన కార్యదర్శి ముక్కపాటి వెంకటేశ్వరరావు, లయన్స్ డిస్టిక్ మాజీ గవర్నర్ కే ఎన్ ప్రసాద్, ఐ హాస్పిటల్ మెంబర్ ప్రముఖ న్యాయవాది రవీందర్ రెడ్డి, డాక్టర్ జాడీ రాజు, గుండా గోపాలకృష్ణలు పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ ఏర్పాటు చేసి 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న తరుణంలో ప్రస్తుతం క్లబ్ అధ్యక్షులుగా లయన్ కర్నాటి రమేష్ కొనసాగుతున్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడలో లయన్ సభ్యుడిగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ చేరిన కొద్ది రోజుల్లోనే ఇంటర్నేషనల్ గుర్తింపు ఐ హాస్పటల్ లభించడం, అవార్డు పొందడం సంతోషకరమని లయన్స్ క్లబ్ అధ్యక్షులు కర్నాటి రమేష్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఐ హాస్పిటల్ కు ఇంటర్నేషనల్ గుర్తింపు, అవార్డు లభించినందుకు లయన్స్ క్లబ్ కార్యవర్గానికి, సీనియర్లకు, సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ముక్కపాటి వెంకటేశ్వరరావు, కేన్ ప్రసాద్ లు మాట్లాడుతూ ఆల్ ఇండియా లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ పర్మినెంట్ ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్ ముంబైలో జరిగినాయని ఎగ్జిబిషన్లో దేశవ్యాప్తంగా లయన్స్ క్లబ్స్ ద్వారా వివిధ నగరాలలో పట్టణాలలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలపై 240 స్టాల్స్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. లయన్స్ ఐ హాస్పిటల్ కు సంబంధించిన స్టాల్స్ లను ఎగ్జిబిషన్లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఐ హాస్పిటల్ ద్వారా వేల మందికి కంటి పరీక్షలు ఉచితంగా ఆపరేషన్లు చేయడం జరిగిందని సమగ్ర వివరాల తో స్టాల్స్ లను ఏర్పాటు చేశామన్నారు. ఎగ్జిబిషన్లో మిర్యాలగూడ క్లబ్ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సంబంధించిన లయన్స్ క్లబ్ ఏర్పాటు నాటి నుంచి నేటి వరకు గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల సంబంధించిన క్లబ్ ద్వారా చేసిన సేవా కార్యక్రమాల సమాచారం స్టాళ్లను సైతం ఏర్పాటు చేశామన్నారు. మిర్యాలగూడ లయన్స్ ఏర్పాటు చేసిన స్టాల్స్ లను ఇంటర్నేషనల్ లయన్స్ గవర్నర్స్, ఇంటర్నేషనల్ లీడర్స్ ఎగ్జిబిషన్ ను సందర్శించి స్టాళ్లను పరిశీలించారు. మిర్యాలగూడ ఐ హాస్పిటల్ ద్వారా చేస్తున్న కంటి వైద్య సేవలను పరిశీలించి అభినందించారని, ఐ హాస్పటల్




నాణ్యమైన మెరుగైన సేవలకు గాను ఉత్తమ అవార్డు అందించడం జరిగిందన్నారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో జూన్ 2017 లో లయన్స్ క్లబ్ ఐ హాస్పటల్ ఏర్పాటుకు కోట్లాది రూపాయల విలువ గల స్థలాన్ని నాడు జాతీయ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎం.రామానుజ చార్యులు చొరవతో టికెవి రంగాచార్యులు రంగనాయకమ్మ దాతృత్వంతో కంటి ఆసుపత్రికీ స్థలాన్ని అందజేయగా 2017 లో ప్రారంభించిన కంటి ఆసుపత్రిలో పేదలకు కంటి పరీక్షలు కంటి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నారు. ఉచితంగా శాస్త్ర చికిత్సలు చేయడం, అద్దాలను మందులను అందజేస్తున్నారు. మిర్యాలగూడ లయన్స్ కంటి హాస్పిటల్ కు ఇంటర్నేషనల్ గుర్తింపు లభించడం పట్ల లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు డాక్టర్ టి శరత్ బాబు అధ్యక్షులు కర్నాటి రమేష్, మీల్స్ ఆన్ వీల్స్ ప్రోగ్రాం చైర్మన్ డైమండ్ మా శెట్టి శ్రీనివాస్ లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ కార్యదర్శి లింగయ్య కోశాధికారి ఎం బాబురావు, లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ సిజేఎస్ఎస్ దివ్యాంగ చార్టర్ అధ్యక్షులు కోల సైదులు ముదిరాజ్, బిఎం.నాయుడు, జోన్ చైర్ పర్సన్ ఏచూరి భాగ్యలక్ష్మి లయన్ మురహరి, మిర్యాలగూడ లయన్స్ క్లబ్బుల అధ్యక్ష, కార్యదర్శులు లయన్ లీడర్లు హర్షం వ్యక్తం చేశారు. అవార్డు లభించినందుకు లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ లయన్స్ సీనియర్లు, లయన్స్ సభ్యులు అభినందనలు తెలిపారు.




## సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరు పని చేయాలి.... ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 29... సికింద్రాబాద్ నియోజవర్గం పార్లమెంటరీ బూత్ స్థాయి సమావేశ%శీ% సీతాఫల్మండి లోని ఓ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఆదం సంతోష్ ఆధ్వర్యంలో డీసీసీ అధ్యక్షులు అనిల్ కుమార్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం మల్లు కట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రతి ఒక్కరు స్పందించాలని సూచించారు. ఈ సమావేశానికి తార్నాక డివిజన్ నుండి టీపీసీసీ సెక్రెటరీ జీడి అమర్నాథ్ గౌడ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున బైక్ ర్యాలీ గా కాంగ్రెస్ నేతలు బయలుదేరి వెళ్లారు.. ఈ కార్యక్రమం లో బ్రహ్మీజీ, శైలేందర్, కిషోర్, శేఖర్, రవి, జాకీర్, సుధా తదితరులు పాల్గొన్నారు.



## సీనియర్ సిటీజేన్లకు సర్కారు భరోసా పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

వార్త మిర్రర్: జగిత్యాలజిల్లా ప్రతినిధి: జనవరి 29:సీనియర్ సిటిజెన్లకు సర్కారు అన్ని విధాలుగా భరోసా కల్పిస్తున్నదని వారికి తాను అండగా ఉంటానని పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి అన్నారు.సోమవారం జగిత్యాల ఇందిరా భవన్ లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ జిల్లా డివిజన్,మండల పట్టణాల ప్రతినిధులు ఎమ్మెల్సీ ని కలిసి తమ సమస్యలను వివరించారు అనంతరం అసోసియేషన్ ముద్రించిన 2024 డైరీలను,అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవం ప్రత్యేక పిలుపు పుస్తకాలను పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ కనిపెంచి ప్రయోజకులను చేసిన తల్లిదండ్రులను వృద్ధాప్యంలో పిల్లలు పోషించడం వారి కనీస బాధ్యతగామెల గాలనిసూచించారు. వయోవృద్ధుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న అసోసియేషన్ ప్రతినిధులనుఅభినందించారు.2019 లో కేంద్రప్రభుత్వం వయోవృద్ధుల సంరక్షణ చట్టం లో చేసిన ప్రయోజనకర సవరణలను 5 ఏళు ్ల గడిచినా అమలు చేయక పోవడం శోచనీయమన్నారు తమ సమస్యల పరిస్కారం కోసం చట్ట సవరణకు ప్రధాన మంత్రి మోదీకి రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ కమిటీలు పోస్టు కార్డులపై వినతులు రాసి పంపినా పట్టించుకోకుండా ఉండడం ను తప్పు పట్టారు. సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ వయోవృద్ధుల చట్టం అమలులోజిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా ఆధ్వర్యంలో జగిత్యాల కోరుట్ల,మెట్ పల్లి ఆర్డీవో లు రాష్ట్రంలో నే నెంబర్ వన్ గా నిలిచారని పేర్కొంటూ అందుకు మా అసోసియేషన్ వయోవృద్ధులకు అందిస్తున్న సేవలను ఎమ్మెల్సీ వివరించారు జీవన్ రెడ్డికి అధిష్టానం మంత్రి పదవి ఇవ్వాలని తమ అసోసియేషన్ తరపున కోరారు.తమను పిల్లల నిరాదరణకు గురవుతున్న సీనియర్ సిటీజేన్స్ తల్లిదండ్రులు ఆర్డీవో కార్యాలయం ఆవరణలో ప్రభుత్వం కేటాయించిన గదిలో ఉన్న సీనియర్ సిటీజేన్స్ కౌన్సెలింగ్ కేంద్రంలో కలిసి తమ సమస్యలు చెబితే తామే దరఖాస్తు రాసి ట్రిబ్యునల్ చైర్మన్లు అయిన ఆర్డీవో లకు సమర్పించి పరిష్కారం కోసం కృషి చేస్తామనన్నారు తమ సీనియర్ సిటిజెన్లకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జి.విశ్వనాథం ఉపాధ్యక్షుడు ఎండి.యాకూబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఆశోక్ రావు ప్రసాద్ మహిళా కార్యదర్శి బోబ్బాటి కరుణ సంయుక్త కార్యదర్శి ఏ.గంగారాం పట్టణ కార్యదర్శి మానాల కిషన్ కోశాధికారి సింగం గంగాధర్,మైనారిటీ వింగ్ అధ్యక్షుడు సయ్యద్ యూసుఫ్ కార్యదర్శి ఎం.డి.ఎక్బాల్ యాకూబ్ హుస్సేన్ పుత్రయ్య కొండాపూర్ కార్యవర్గ ప్రతినిధులు దేవేందర్ రావు,కండ్లే గంగాధర్ గంగారెడ్డి రాజ గోపాల చారి తదితరులు పాల్గొన్నారు



## మద్యం సేవించి వాహనం నడపటం అతి ప్రమాదకరం.. బేగంపేట్ టిటిఐ ఏసీపీ జి శంకర్ రాజు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 29... జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, బేగంపేట్ ఏసీపీ మరియు వారి సిబ్బంధి అద్వర్యంలో కే ఎల్ ఎం ప్రసాద్ ఆడిటోరియంలో నాంపల్లి లోని జొమోటో సిబ్బందికి రోడ్ సేఫ్టీ అవేర్నెస్ కార్యక్రమం పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపి శంకర్ రాజు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడిపినందుకు జరిమానా రూ.10,000 మరియు,లేదా ఆరు నెలల జైలు శిక్ష, మద్యం సేవించి వాహనం నడిపితే కుటుంబంలో విషాద ఛాయలు నేలకొంటాయన్నారు. 2023 సంవత్సరంలో మద్యం సేవించి వాహనం నడిపిన సుమారు 18000 మందికి వారి భార్య మరియు తల్లి తండ్రుల సమక్షంలో టిటిఐ బేగంపేట్ లో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది అని చెప్పారు. అతి వేగంతో వాహనం నడపటం ప్రమాదకరం అన్నారు. వాహనాలు అతి వేగంతో నడపటం ఎప్పుడు ప్రమాదకరం అన్నారు. రహదారులపై క్రమశిక్షణగా వ్యవహారించాలి మరియు మీ రక్షణ కు, ఇతరుల రక్షణకై వాహనాలను జాగ్రత్తగా నడపాలి అన్నారు. అతి వేగం, ర్యాష్ అండ్ అజాగ్రత్త డ్రైవింగ్ తో ఇతర వ్యక్తుల ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా వాహనాన్ని నడిపితే భారీ జరిమానా కట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.చాల మంది మద్యానికి అలవాటపడి వారి అమూల్యమైన భవిష్యతును కోల్పోతున్నారని, ముక్యంగా యువత దేశాభివృద్ధికి ఆదర్శప్రాయంగా నిలవాలి అని చెప్పడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి సుమారు 150 మంది జొమోటో సిబ్బంది తో పాటు రిటైర్డ్ ఏసిపి లీగల్ అడ్వైజర్ నారాయణప్ప, జోనల్ హెడ్ భార్గవ్, హరీష్, కృష్ణ పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీలో రన్నర్ గా నిలిచిన రాయికల్ కెమెరా క్లబ్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 29

జగిత్యాల జిల్లా కథలాపూర్ కెమెరా క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జగిత్యాల జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో 12 మండలాలు పాల్గొనగా అందులోఅద్భుతమైన ఆట ప్రదర్శించి ఫైనల్ చేరి రాయికల్ కెమెరా క్లబ్ రన్నర్ గా విజయం సాధించారు. ఈ టీంలో రాయికల్ కెమెరా క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్,మరియు సభ్యులు సురేష్,సతీష్,మహేష్,బలరాం,ఆ డెపు సురేష్,రవి ,శ్రీకాంత్,నరేష్ మరియు ఇతర ఫోటో గ్రాఫర్లు పాల్గొన్నారు.

## గొర్రెలైనా ఇవ్వాలి లేదా డబ్బులైనా ఇవ్వాలి గొర్రెల పంపిణీ పథకాన్ని కొనసాగించాలి

వార్త మిర్రర్ మోత్కూర్ జనవరి 29జి ఎమ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు రాష్ట్ర వ్యాప్తంగా గొర్రెల కోసం డీడీలు చెల్లించిన గొల్ల కురుమలకు వెంటనే గొర్రెలైనా ఇవ్వాలి లేదా డబ్బులైనా ఇవ్వాలని,గొర్రెల పంపిణీ పథకాన్ని కొనసాగించాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం భువనగిరిలో జి ఎంపి ఎస్ 2024 డైరీని ఆవిష్కరించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ డీడీలు చెల్లించిన గొల్ల కురుమలు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు ఎనభై వేల మంది ఉండగా భువనగిరి జిల్లాలో 342మంది ఉన్నారని తెలిపారు.ఒక్క యాదాద్రి భువనగిరి జిల్లాలోనే 342మంది ఒక్కొక్కరు ? 43,750 రూపాయల చొప్పున ? 1,49,62,500 రూపాయలు జిల్లా కలెక్టరు ఖాతాలో జమచేసి గొర్రెల కోసం ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మోత్కూర్ మండల పరిధిలోని దాచారం గ్రామంలోని 26మంది గొర్రెల పెంపకందారులు తమ డబ్బులు తిరిగి ఇవ్వాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారుల చుట్టూ తిరుగుతున్నారు.రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వం డీడీలు చెల్లించిన గొల్ల కురుమలందరికీ రైతుబంధు మాదిరిగానే గొర్రెల పంపిణీ పథకాన్ని కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు,జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ్మ,, ఉపాధ్యక్షులు బుడుమ శ్రీశైలం,జిల్లా కమిటీ సభ్యులు పాక జహంగీర్,గ్రామ సొసైటీ అధ్యక్షులు జమదగ్ని,ననుబాల నరేందర్,మంగపండ్ల మల్లయ్య పాల్గొన్నారు.



## సాగర్ ఎడమ కాల్వ ఆయకట్టులో ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించిన

### మాజీ ఎమ్మెల్యే, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రంగారెడ్డి

మిర్యాలగూడ, జనవరి :- 29 (వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం తక్కెళ్లపహాడ్, మైనవారి గూడెం, ఉట్లపల్లి గ్రామాలలో సాగర్ ఎడమ కాలువ నీరు రాక, భూగర్భ జలాలు పడిపోయి నీరులేక ఎండిపోతున్న పంటపొలాలను రైతు సంఘం ఆధ్వర్యంలో మాజీ శాసనసభ్యులు, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగర్ ఎడమ కాలువకు నీళ్లు విడుదల చేసి, ఎండిపోతున్న పంటపొలాలను, పడిపోతున్న భూగర్భ జలాలను కాపాడాలని, అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి రైతులను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.రైతులు ఎకరానికి దాదాపు 25,000 ఖర్చు పెట్టి పంట వేశారని కంటికి రెప్పలాగా కాపాడుతూ వచ్చినటువంటి పంట నేడు పొట్టదశకు వచ్చిందని కానీ సాగర్ ఎడమ కాలువకు నీరు విడుదల చేయక పోయే సరికి, భూగర్భ జలాలు పడిపోయి నేల మొత్తం నెర్రలు బారి పంట చేతికొచ్చే పరిస్థితి లేకుండా పోతుందని అన్నదాత ఆవేదన చెందుతున్నాడని వారు పేర్కొన్నారు. ప్రస్తుతం అధికారం లో కాంగ్రెస్ ప్రభుత్వం కర్ణాటక ప్రభుత్వం తో మాట్లాడి ఆల్మట్టి నుంచి నీరు వచ్చేవిదంగా మాట్లాడి నీళ్లు ఇచ్చే విదంగా చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాని సూచించారు. లేకుంటే రాబోయే రోజులలో తాగునిటీ కి ఇబ్బందిపడే పరిస్థితి ఉంటుందని వారు ఆవేధన చెందారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, %ఙ్భీ×% జిల్లా అధ్యక్షులు రవినాయక్, గీత సంఘం జిల్లా కార్యదర్శి చౌగాని సీతారాములు, రైతు సంగం మండల అధ్యక్షులు గోవిందరెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు చౌగాని వెంకన్న, ఉన్నం వెంకటేశ్వర్లు, నాగ్ హుస్సేన్,గజ్జి శేఖర్, నాగయ్య రైతులు పాల్గొన్నారు.



## మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, జనవరి 29.

కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కృష్ణారావు ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం వేణు గోపాల్. బీజేపి పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. వారితో పాటు 100 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఉపాధ్యక్షులు నయీం, మరియు కౌన్సిలర్లు ఏంబెరి నాగభూషణం, ఆడేపు మధు, సంగే లింగం మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## మానవత్వం చాటుకున్న చిన్ననాటి స్నేహితులు 50 వేల రూపాయలు పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి జనవరి 29

సిద్దిపేటజిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలో కొంత కాలం క్రితం జెరిపోతుల శంకర్ బాబు అకస్మిక మరణించారు. అతనికి ఇద్దరు కూతుర్లు,తనతో చదువుకున్న చిన్ననాటి 1998-99.10వ తరగతి చిన్ననాటి మిత్రులందరు కలిసి తమవంతు సహాయంగా ఆడపిల్లల ఇద్దరికి,యాభై వేయిల రూపాయలు పోస్ట్ ఆఫీస్ లో డిపాజిట్ చేశారు.స్నేహితుడి భార్య పేరు మీద ఒక సంవత్సరంకు గానూ పదిలక్షల బీమా చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బొమ్మిడీ లక్ష్మణ్,జెట్టి శ్రీనివాస్, జక్కని శ్రీనివాస్,కముటం శ్రీను, అన్నల్దాస్ మల్లేశం,బూర్గుల రాజు,వడ్డేపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## శాంతి భద్రతలకు విఘాతం కలిగించి చట్ట వ్యతిరేక పనులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు

మహేశ్వరం నూతన ఎస్ హెచ్ ఓ హెచ్.వెంకటేశ్వర్లు

మహేశ్వరం (వార్త మిర్రర్ ప్రతినిధి) : మహేశ్వరం పోలీస్ స్టేషన్ నూతన ఎస్ ఎచ్ ఓ గా పదవి బాధ్యతలు స్వీకరించిన హెచ్ వెంకటేశ్వర్లు తదనంతరం మాట్లాడుతూ మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై చట్ట ప్రకారంగా కఠిన చర్యలు తీవ్రంగా ఉంటాయని అలాగే ప్రతి ఒక్కరు పార్టీలకు అతీతంగా సహకరించాలన్నారు చట్టానికి వ్యతిరేకంగా అక్రమంగా వ్యాపారాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు హయత్ నగర్ ఎస్ ఎచ్ ఓ గా పనిచేసిన ఆయన మహేశ్వరం ఎస్ ఎచ్ ఓ గా బదిలీపై వచ్చారు ఇక్కడ పనిచేసిన ఎస్ ఎచ్ ఓ ముని హైదరాబాద్ మల్టీజోన్ టూ కు ట్రాన్స్ఫర్ అయ్యారు

# నల్లగొండ జిల్లా ఇంటర్ విద్యాధికారి డీఐఈఓను సస్పెండ్ చేయాలి

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి బహిరంగ లేఖ.... ఓయూ పొలిటికల్ సైన్స్ రీసెర్చ్ స్కాలర్ వలిగొండ నరసింహ



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 29.. ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా యూనివర్సిటీకి కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకొచ్చి పరిశోధన విద్యని అభివృద్ధి చేస్తామని గొప్పలు చెప్పినటువంటి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారి మాటలు నీటి మూటలేనా ...? నూతన విద్యా విధానం పేరుతో అనేక సంస్కరణలు తీసుకొచ్చి విశ్వవిద్యాలయాలను ప్రతిష్టపరిచి పరిశోధన రంగాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేలా రీసెర్చ్ స్కాలర్స్ కోసం తన సహాయం ఉంటదని చెప్పినటువంటి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదని ఓయూ రీసర్చ్ స్కాలర్ వలిగొండ నరసింహ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన బహిరంగ లేఖలో మాట్లాడుతూ మంత్రులు కనీసం ప్రభుత్వం నుంచి ఇచ్చేటువంటి ఫెలోషిప్ లను కూడా పరిశోధక విద్యార్థులకు అందించకపోవడం ఉన్నత విద్యకు అనేకమంది వివిధ వర్గాల విద్యార్థులని దూరం చేయడమే బిజెపి ప్రభుత్వం పనిగా పెట్టుకుందని అన్నారు, కేంద్రంలో అత్యంత వెనుకబడినటువంటి దళిత,మైనారిటీ మరియు ఓ బి సి విద్యార్థులకి ఇచ్చేటువంటి నేషనల్ ఫెలోషిప్ లని వివిధ కారణాల చూపుతూ ఆపడం వెనకాల ప్రభుత్వ యొక్క అంతర్యం ఏమిటో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గారు సమాధానం చెప్పిన తర్వాతనే ఉస్మానియా యూనివర్సిటీలో అడుగు పెట్టాలని లేదంటే విద్యార్థుల యొక్క ఆక్రోశానికి గురికాక తప్పదని అన్నారు.ఉస్మానియా యూనివర్సిటీలో కలర్ కలర్ లైటింగ్ లతో విద్యార్థుల జీవితాలో వెలుగులు నిండవని ఉస్మానియా యూనివర్సిటీలో విద్యను అభ్యసించే పేద వర్గాల విద్యార్థుల యొక్క సమస్యలు పరిష్కరించినప్పుడే వారి యొక్క జీవితాలు మెరుగుపడతాయి, కాబట్టి సమస్యలు పరిష్కారం కావాలంటే పరిశోధక విద్యార్థులకు ఫెలోషిప్స్ ఇచ్చే లాంటి పైన స్పష్టమైన వైఖరిని కేంద్ర మంత్రి గారు చెప్పాలని డిమాండ్ చేశారు.



## రజక కమ్యూనిటీ భవనం ప్రారంభించిన ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య

యాదగిరిగుట్ట, వార్త మిర్రర్ :

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని సైదాపురం గ్రామంలో రజక కమ్యూనిటీ భవనం ప్రారంభించిన ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గం,ఎమ్మెల్యే విప్ బిర్లా ఐలయ్య. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా రజక రిజర్వేషన్ సమితి సలహాదారులు బొజ్జ శాంబెష్, రజక జిల్లా అధ్యక్షులు జూపల్లి నాగేష్, ఉపాధ్యక్షులు పాండురాజు ఉప్పలయ్య, జిల్లా నాయకులు పాండురాజు, నరసింహ, సైదాపురం గ్రామ రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## వాంకుణావత్ ముత్యాలి మృతి బాధాకరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

చందంపేట జనవరి 29 వార్త మిర్రర్ :

చందంపేట మండలం తెల్దెవరపల్లి గ్రామానికి చెందిన ఎల్ఐసి డిఓ లీమ్య నాయక్ తల్లి వాంకుణావత్ ముత్యాలి మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం ఆమె కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ముత్యాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట రైతు బంధు అధ్యక్షులు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,రమావత్ మోహన్ కృష్ణ,స్థానిక సర్పంచ్ సభవత్ పాప నాయక్,తరి గోవర్ధన్, నేనావత్ చంద్రబాబు,తదితరులు ఉన్నారు.



## ఎమ్మెల్యే పాయం సూచన మేరకు తోగూడెం గ్రామాన్ని సందర్శించిన ఎంపీఓ వెంకటేశ్వరరావు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జనవరి 29(వార్త మిర్రర్): పినపాక మండలం, తోగ్గూడెం గ్రామంలో నెలకొన్న నీటి ఎద్దడి సమస్యను తీర్చాలని పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును గ్రామస్తులు వెళ్లి కలవగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత శాఖ అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ మేరకు పినపాక మండల ఎంపీఓ వెంకటేశ్వరరావు ఎమ్మెల్యే సూచన మేరకు తోగ్గూడెం గ్రామానికి వెళ్లి పరిస్థితిని పరిశీలించగా గతంలో నిర్మించిన నీటి ట్యాంకు సామర్థ్యం తక్కువగా ఉండటం వలన నీటి పంపిణీ సరిగా జరగటం లేదని మరొక నూతన ట్యాంకును బోరు బావిని ఏర్పాటు చేస్తే సమస్యకు పరిష్కారం లభించే అవకాశం ఉందని గ్రామస్తులకు సూచించారు. ఎంపీఓ వెంకటేశ్వరరావు సూచనల మేరకు గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు పాయం సమ్మక్క, చిట్టిమల్ల సతీష్, గాంధార్ల సమ్మయ్య, సల్లూరి లక్ష్మణ్, పూనెం వెంకటేశ్వర్లు, పాయం వెంకటేశ్వర్లు, జల్లారపు రాంబాబు తదితర గ్రామ ప్రజలు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీఓ వెంకటేశ్వరరావును కలిసి గ్రామంలో నెలకొన్న నీటి సమస్యను రానున్నది వేసవికాలం కాబట్టి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులకు నీటి సౌకర్యం కల్పించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీవో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమస్య పరిష్కారం దిశగా ప్రభుత్వానికి ఎమ్మెల్యే పాయం ద్వారా ప్రతిపాదనలు త్వరలోనే పంపుతామని హామీ ఇవ్వడం జరిగింది.

## ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్



దేవరకొండ జనవరి 29 వార్త మిర్రర్ : దేవరకొండ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా చేయడం జరిగింది. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లా లో ఇంటర్ విద్యా వ్యవస్థనుడీఐఈఓ పూర్తి గా ప్రభుత్వ జూనియర్ కళాశాల మూత పడడానికి కంకణం కట్టుకున్నారు.డీఐఈఓ మూడు సంవత్సరాల కాలంలో జిల్లాలోని ప్రభుత్వ కళాశాలలో సమస్యలు మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుచున్నవి.ఎక్కడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏదైనా సమస్య బహిర్గతం అవుతుంది .ఆ సమస్య పై విచారణ బహిర్గతం అవుతుంది.వారిపై ఏ యాక్షన్ తీసుకున్నారనే ది మాత్రం ఎవరికీ తెలియదు ఇది నల్లగొండ జిల్లా డీఐఈఓ నైజం.నల్లగోండ జిల్లా లో దొంగ సర్టిఫికెట్లతో అనేకమంది ఉద్యోగులు రెగ్యులర్ అయ్యి విధులు నిర్వహిస్తున్నా వారి పైన ఏ చర్యలు లేవు. దీనివల్ల నిజమైన సర్టిఫికెట్లు ఉన్నవారు బదనామవుతున్నారు. ఎంతో గొప్ప చదువులు చదివిన నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుంది. అనేక ప్రభుత్వ కళాశాలలో జరుగుతున్న తగాదాలకు డీఐఈఓ ఓనే కారణం .చిన్న సమస్య ప్రారంభంలోనే పరిష్కరించక దానిని పెంచి తన స్వలాభం కోసం ఉపయోగించుకోవడం వల్ల ఇవ్వాలా జిల్లాలో ఒక ప్రిన్సిపాల్ సస్పెండ్ అయ్యాడు. ఎనిమిది కళాశాలలో లెక్చరర్లు పైన ప్రిన్సిపాల్ ల పైన బోర్డులో ఫిర్యాదులు చేయబడి ఉన్నాయి. వీరు బాధ్యతలు చేపట్టిన తర్వాత ఏటేటా ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థుల సంఖ్య పూర్తిగా పడిపోయింది. అవసరం లేని చోట ఖాళీలకు అనుమతి రాయడం. ఏ సౌకర్యాలు లేని కనీస విద్యార్థులు లేని ఎన్నో కాలేజీలకు అనుమతిని ఇస్తున్నాడు .గృహంలో కాలేజీ నడపొద్దు అని ఉన్నా బహిరంగంగా అనుమతిని ఇస్తున్నాడు. కొన్ని కాలేజీల వాళ్లు డిఐఈఓ కి ప్రతి విద్యార్థికి ఇంత అని లెక్కగట్టి తీసుకుంటున్నాడు. పరీక్షల సమయంలో ఒకే సెంటర్ కు ఒకే లెక్చరర్ ను వరసగా డ్యూటీలు వేస్తున్నాడు. తన అనుచరులకు కావలసిన చోట. తనకు గిట్టని వారికి మరొక చోట డ్యూటీలు వేస్తున్నాడు.ప్రాక్టికల్ పరీక్షలలో అనేక కాలేజీలలో ల్యాబ్స్ లేకున్నా, వాళ్లు ప్రాక్టికల్స్ చేయించకున్నా వారి వద్ద లంచాలు పుచ్చుకొని వదిలేస్తున్నాడు. కేవలం నామమాత్రంగా తిరుగుతూ తన స్వలాభం కోసం మాత్రమే ఉద్యోగాన్ని ఉపయోగించుకుంటూ జిల్లా ఇంటర్ విద్యా వ్యవస్థను అభాసు పాలు చేసే విధంగా వ్యవహరిస్తున్నాడు. ఇతనిని వెంటనే విధుల నుంచి తొలగించి సమగ్ర విచారణ చేస్తే మేము ఆ విచారణలో నిజాలను అందిస్తాము. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తాం అని హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ దేవరకోండ డివిజన్ కార్యదర్శి బుడిగ వేంకటేష్ కోరె రమేష్ రవీందర్ జగదీష్ చందు ప్రవీణ్ అశోక్ రావణ్ జగదీష్ జగన్ వీరన్న తదితరులు పాల్గొన్నారు



## దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

పీ. ఏ.పల్లి జనవరి 29 వార్త మిర్రర్ :పీ. ఏ.పల్లి మండల పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా పాలన తెచ్చామని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు.సోమవారం నాడు పీ.ఏ.పల్లి మండలం అజ్మాపురం,దుగ్యాల, ఘనిపల్లి, గ్రామాలలో 20 లక్షలతో నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను ఎమ్మెల్యే సర్పంచ్లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను రైతులను విద్యార్థులను నిరుద్యోగులను మహిళలను అన్ని వర్గాల బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోకుండా మోసం చేసిందని విమర్శించారు.గ్రామాల అభివృద్ధి పేదల సంక్షేమ లక్ష్యంతో పని చేస్తామన్నారు ప్రజల మెప్పు పొందేలా నిరంతరం ఈ ప్రాంత అభివృద్ధి కోసం పని చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పీఏ పల్లి సర్పంచ్ సైదమ్మ శ్రీనివాస్,అజ్మాపురం సర్పంచ్ ఆదిరాల నగేష్,దుగ్యాల సర్పంచ్ జయమ్మ లచ్చిరెడ్డి,గనిపల్లి సర్పంచ్ మునగాల అంజిరెడ్డి,ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి,జెడ్పిటిసి శోభారాణి ఏవి రెడ్డి,పిఎస్ సి ఎస్ చైర్మన్ వెలుగూరి వల్లపు రెడ్డి,వైస్ ఎంపీపీ అర్వపల్లి సరిత నరసింహ, ఎంపీఓ మోహన్ రెడ్డి,ఎంఈఓ తరి రాములు,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వీరబోయిన ఎల్లయ్య. పిసిసిఎస్ డైరెక్టర్ తేరా మణిపాల్ రెడ్డి. నెర్మట సతీష్ రెడ్డి. కుక్కల గోవర్ధన్ రెడ్డి. వివిధ గ్రామాల సర్పంచులు. ఎంపీటీసీలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీ పాలక మండలి పదవి ముగింపు సందర్భంగా సర్పంచ్, వార్డు మెంబర్లను సన్మానించిన కాంగ్రెసు పార్టీ గ్రామ శాఖ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 29 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపహాడ్ గ్రామంలో గ్రామ సర్పంచ్ సుబ్బూరు వెంకటేష్, ఉప సర్పంచ్ సుబ్బురు అంజమ్మ-వెంకటేష్,1 వార్డు మెంబర్ సుంకరి ధనమ్మ-పరశురాములు, 3 వార్డు మెంబర్ కొత్తపెల్లి కిష్టమ్మ-ఉప్పలయ్య, 7 వార్డు మెంబర్ ఆలంశెట్టి ఉమామహేశ్వరి-లక్ష్మీనారాయణ మరియు గ్రామ కో ఆప్షన్ మెంబర్ కాలె వెంకటేష్ ల పదవి కాలం పూర్తయిన సందర్భంగా కాంగ్రెసు పార్టీ పల్లెపహాడు గ్రామ శాఖ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుబ్బురు వెంకటేష్ మాట్లాడుతూ పదవి ఉన్న లేకున్నను గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెసు పార్టీ గ్రామ శాఖ నాయకులు పాల్గొన్నారు.



## అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలి-సిపిఐ డిమాండ్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 29 :

అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సోమవారం రోజు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పేదలు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిరుపేదలు 2000 మంది అర్హుల జాబితా నిర్ణయించిన వారికి అలాగే స్థానికంగా భువనగిరిలో గత 20 సంవత్సరాలుగా ఇతర ప్రాంతాలలో ఇంటి కిరాయిలు చెల్లిస్తూ వ్యవసాయ కూలి పనులు ప్లాస్టిక్ సామాన్లు ఇతర వస్తువులు ఏరుకొని అమ్మి వచ్చిన డబ్బులతో వారి వారి కుటుంబాలను పోషించుకుంటున్నారు.సోమవారం రోజు సిపిఐ పార్టీ జిల్లా కార్యాలయం నుండి ప్రదర్శనగా వెళ్లి కలెక్టర్ కి లబ్ధిదారుల జాబితాలో సమర్పించడం జరిగింది.ప్రదర్శనను సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు ప్రారంభించారు.అశోక్ మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం భువనగిరి పురపాలిక పరిధిలోగల స్థలాలు ఇల్లు లేని వారు వందల సంఖ్యలో ఉన్నారని ఇంటి కిరాయిలు చెల్లించడంలో కుటుంబాలను పోషించడంలో చాలా చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఈ సంవత్సరం భువనగిరి పరిసర ప్రాంతాలలో గల ప్రభుత్వ భూములలో అందరికీ ప్రతి కుటుంబానికి 150 గజాల చొప్పున స్థలాలు కేటాయించాలని కొత్త ఇల్లు నిర్మాణానికి ఆరు లక్షలు కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినారు.ఇట్టి విషయం జాప్యం జరగకుండా విచారణ చేసి లబ్ధిదారులకు స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్ లబ్ధిదారులు గొల్ల రాముడు అల్లేన్న నరసింహులు గొల్ల గౌరమ్మ బోయ రాధమ్మ బోయ రామేశ్వరమ్మ లక్ష్మీదేవి సుంకన్న రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థాన నూతన పాలకమండలి ఏకగ్రీవ ఎన్నికలి "చైర్మన్ గా గుండెగాని అయిలయ్య గౌడ్ మరియు 12 మంది సభ్యులుగా ఎన్నిక"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 29 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని శ్రీ రామ లింగేశ్వర స్వామి దేవస్థాన నూతన పాలకమండలి ఎన్నికకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సర్పంచ్ జన్నాయికోడె నగేష్ అధ్యక్షతన సభ్యులు గుండెగాని ఐలయ్యని చైర్మన్ గా మరియు పాలకమండలి సభ్యులుగా దిగోజు శ్రీనివాస్ చారి, యాస గోవర్ధన్ రెడ్డి, కొంగరి పరుషరాం, బూడిది శేఖర్, గట్టు శేఖర్, ఎలిమినేటి యెలేందర్, రాచమల్ల సత్తయ్య, కందడి వెంకట్ రెడ్డి, మజ్జిగ నర్సయ్య, ఇంజమూరి నర్సింహా,మజ్జిగ నరేష్ ,పైళ్ళ ప్రశాంత్ లను అఖిల పక్ష నాయకుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. పదవీ బాధ్యతలు చేపట్టిన నూతన చైర్మన్ అయిలయ్యని, మాజీ చైర్మన్ పొన్నగాని జహంగీర్ గౌడ్ మరియు పాలకమండలి సభ్యులకు ప్రజా ప్రతినిధులు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచులు బీసు చందర్ గౌడ్, యాస లక్ష్మారెడ్డి,నాయకులు పోతగాని మల్లేశం, పొన్నగాని జహంగీర్ గౌడ్, గడ్డం దశరథ గౌడ్, మురారిశెట్టి మల్లేశం, దొంతరబోయిన భాస్కర్, తుమ్మల నర్సి రెడ్డి, పంజాల అయిలయ్య, కోరే భిక్షపతి, రచ్చ గోవర్ధన్ నేత, బొబ్బల ఇంద్రా రెడ్డి,గజరాజు కాశీనాథ్,బండారు సత్యనారాయణ,లోడి వెంకటయ్య, పంజాల వెంకన్న, పంజాల నర్సయ్య,నాగం లక్ష్మారెడ్డి , బొబ్బల లాల్ రెడ్డి, పైళ్ళ దామోదర్ రెడ్డి,సుల్తాన్ పురుషోత్తం , నోముల యాదగిరి, ఎలగందుల శ్రీను,మద్దెల బాల నర్సయ్య, రాగటి మత్స్యగిరి, ఎలగందుల మహేష్, తదితరులు పాల్గొన్నారు.



## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

ఆత్మకూర్ (ఎం)వార్త మిర్రర్ జనవరి 29 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రాఘవాపురం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికి ఆరు గ్యారెంటీల పథకాలు వస్తాయి. ఆలేరు నియోజకవర్గం అభివృద్ధిలో ముందజలో ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, జడ్పీటీసీ కోడిత్యాల నరేందర్ గుప్తా, వైస్ ఎంపీపీ పద్మ పాపయ్య యాదవ్, సర్పంచ్ దొండ కమలమ్మ రాంరెడ్డి, ఉపసర్పంచ్ నరేష్, వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శి స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సైదాపూర్ గ్రామంలో రజక భవనాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యాలి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 29 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామంలో రజక భవనం ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. ముందుగా సైదాపూర్ గ్రామంలోని వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారు మాట్లాడుతూ నా స్వంత గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని అన్నారు. నేను మీ బిడ్డను మీ ఆశీస్సులు ఏల్లావేలలా ఉండాలని అన్నారు. ఆలేరు నియోజకవర్గ ప్రజలకు నాయకునిగా కాకుండా సేవకుడిగా పనిచేస్తానని అన్నారు. ప్రజల ఆశీస్సులు అభిమానం ఏల్లావేలలా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెసు పార్టీ నాయకులు, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పార్లమెంటు సమావేశాల్లో ఏబిసిడీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించిలి

**కమిటీల పేరుతో కాలయాపన**

**చేస్తూ ఎన్నికలకు వెళ్ళాలనే భావన సరికాదు"**

**వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని ఎండగడతాము'**

**టిఎంఆర్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు కూరెళ్ళ రమేష్ మాదిగ"**




ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 29 :ఇటీవల జింఖాన గ్రౌండ్లో జరిగిన మాదిగల విశ్వరూప మహాసభలో బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ఏబిసిడి వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తానని మాట ఇచ్చి మాట తప్పి ఇప్పుడు కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నందున కాలయాపన గాదు రేపు జరగబోయే బడ్జెట్ పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి మాదిగలకున్యాయం చేయాలని అన్నారు. లేనియెడల ఈసంవత్సరం ఏప్రిల్ మే నెలలో జరిగే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని ఎండగడతామని అన్నారు. గ్రామాల్లో నిరసనలు వ్యక్తం చేస్తామని అన్నారు. సోమవారం రోజు రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి యాదాద్రి భువనగిరి జిల్లా నుండి జిల్లా అధ్యక్షులు కూరెల్ల రమేష్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి రంగపురం స్వామి మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భైరపాక నాగరాజు మాదిగ, నియోజకవర్గ ఇన్చార్జిలు గంగాపురం రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు సంగీ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బోట్ల శ్రీను, జిల్లా నాయకులు కొంపెల్లి భాస్కర్, రాంపాక రాములు, వస్తువులు ఎల్లయ్య, మేడి శీను, మేడి చంద్రయ్య, రామచంద్రు, బొట్ల అనిల్, వివిధ మండల అధ్యక్షులు బైరపాక సురేష్, బొమ్మలరామారం జంగయ్య, ఇటుకల శ్రీను, వంగపల్లి చిరంజీవి, రాజపేట శ్రీను, పోచంపల్లి యాదగిరి, బీబీనగర్ శేఖర్, కూరెళ్ల అర్జున్, వివిధ మండలాధ్యక్షులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆ మంత్రి అహంకారం తలకెక్కి మాట్లాడుతున్నాడు : గొంగిడి సునిత మహేందర్ రెడ్డి ఫైర్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 29 :

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి అహంకారం తలకెక్కి మాట్లాడుతున్నాడని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునితామహేందర్రెడ్డి ఘాటుగా విమర్శించారు. జిల్లాలోని గూడూరు గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం ప్రారం భోత్సవంలో మంత్రి సమక్షంలోనే కాంగ్రెస్ గుండాలు జడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి పై దాడులకు పాల్పడటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...గతంలో కోమటిరెడ్డి భువనగిరి ఎంపీగా ఉన్నప్పుడు ఒక్కనాడు భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధి కోసం మాట్లాడ లేదని ఆరోపించారు. ఈ రోజు మంత్రిగా పని చేస్తూ మంత్రి సమాన హెూదా కలిగిన వ్యక్తిని అవమానం చేస్తూ మాట్లాడటం సరికాదన్నారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం అయితే సహించేది లేదని హెచ్చరించారు. సందీప్రెడ్డిపై జరిగిన దాడిపై ప్రజాస్వామిక వాదులంతా ఖండించాలన్నారు.



## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి-కలెక్టర్ హనుమంత్ కే జెడంగే

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 29 :

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే ప్రజలను కోరారు. సాధారణ ఎన్నికలు లోక్ సభ -2024లో భాగంగా ఈవిఎం, వివిప్యాట్ యంత్రాలపై అవగాహన కలిగించడానికి సోమవారం నాడు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఈవీఎం (%జుఎవీ%) ప్రదర్శన కేంద్రాన్ని అయన ప్రారంభించారు. కలెక్టరేట్ కార్యాలయానికి పని మీద వచ్చే ప్రజలు ఈవీఎం ప్రదర్శన కేంద్రంలో ఓటింగ్ యంత్రాల పనితీరు పట్ల అవగాహన పొందాలని కోరారు. అంతకుముందు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంల గోదామును తెరచి అవగాహన కార్యక్రమం నిమిత్తం అవసరమైన ఈవీఎం, వివి ప్యాట్, కంట్రోల్ యూనిట్లను తీసుకొని చెక్ చేశారు. కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్ రావు, కాంగ్రెస్ పార్టీ నుండి సయ్యద్ ముల్తాన, సోమా రవీందర్ రెడ్డి, కె.నాగరాజు, బహుజన సమాజ్ పార్టీ నుండి బట్టు రామచంద్రయ్య, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరా చారి, ఎలక్షన్ డిటి శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.



## త్రినేత్ర గ్రాండ్ రెస్టారెంట్ ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 29 :

ఆలేరు-జనగాం బైపాస్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన త్రినేత్ర గ్రాండ్ హెూటల్ ని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓటల్ యజమానులకు బీర్ల ఐలయ్య శుభాకాంక్షలు తెలిపారు.

## గౌడ సంఘం మరియు గ్రామ పంచాయతీ భవనాలు ప్రారంభం



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 29 :యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకొండూర్ మండలం మాటూరు గ్రామంలో సోమవారం రోజు నూతనంగా నిర్మించిన గౌడ సంఘం భవనం మరియు గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోతిరెడ్డి స్వప్న స్కైలాబ్ రెడ్డి, ఎంపిపి పైళ్ల ఇందిర సత్యనారాయణ రెడ్డి, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు,మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు యెల్లాంలా సంజీవరెడ్డి,మాజీ బ్లాక్ కాంగ్రెసు అధ్యక్షుడు పచ్చిమట్ల మధార్ గౌడ్, మాజీ ఎంపిపి వీసం వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటీసీ మల్లేషం,మండల నాయకులు చాడ శశీధర్ రెడ్డి,గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.




## ఉపాధి హామీ పనులు సక్రమంగా నిర్వహించాలి సామాజిక తనిఖీలో ఎడిఆర్డీఓ నవీన్

మిర్యాలగూడ, జనవరి 29:-( వార్త మిర్రర్) జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు సక్రమంగా నిర్వహించాలని నల్లగొండ జిల్లా సహాయ గ్రామీణాభివృద్ధి అధికారి నవీన్ అన్నారు. సోమవారం మిర్యాలగూడ మండలంలోని 46గ్రామపంచాయతిలలో 2022-23 లో చేపట్టినపదమూడో విడత ఉపాధి పనుల సామాజిక తనిఖీ నివేదికను మండల స్థాయిలో ఎంపిపి నూకల సరళ హనుమంతరెడ్డి అధ్యక్షతన ప్రజా వేదికలో చదివి వినిపించారు. వేదికను ఏడిఆర్డిఓ నిర్వహించి అవకతవకలు లేకుండా సామాజిక తనిఖీ నిర్వహించ్చారా అని అడిగారు. వేదికలో ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, డివిఓ వేణుగోపాల్ రావు, అంబుడ్స్మెన్ ఘోరి, ఎవిడి గౌతమ్ లు పాల్గొన్నారు.



## దేవరకొండ పట్టణ రూపురేఖలను సర్వాంగ సుందరంగా మారుస్తా మున్సిపల్ అధికారులు అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపాలి మున్సిపల్ సమావేశంలో ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ జనవరి 29 వార్త మిర్రర్ :మున్సిపల్ అధికారులు దేవరకొండ పట్టణ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని పట్టణాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని దేవరకొండ మున్సిపాలిటీ పై మున్సిపాలిటీ అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. సోమవారం నాడు దేవరకొండ పట్టణంలో దేవరకొండ పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ ఆధ్వర్యంలో మునిసిపల్ సాదారణ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ దేవరకొండ పట్టణ అబివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానని తెలిపారు. దేవరకొండ పట్టణ రూపు రేఖలు మారుస్తానని రాబోయే వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా చూడాలని మునిసిపల్ కమీషనర్ వెంకటయ్య ని ఆదేశించారు. దేవరకొండ పట్టణం రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ఇంటి నిర్మాణాలు పెరుగుతున్నాయి వాటిని దృష్టిలో ఉంచుకొని అధికారులు అక్రమ నిర్మాణాలపై పేర్చించేది లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేసి అక్రమ నిర్మాణాలను ఎక్కడికి అక్కడే నిక్షిప్తం చేసే విధంగా పనిచేయాలని దేవరకొండ మున్సిపాలిటీ ఖజానాను పెంచాలని ఆయన అధికారులకు సూచించారు. ముఖ్యంగా పట్టణంలో విద్యుత్ కొరత ఆయా వార్డులలో ఉన్నప్పటికీ పరిష్కరించే దిశగా విద్యుత్ అధికారులతో కొద్దిరోజులలో సమావేశం ఏర్పాటు చేస్తామని వారున్నారు. పట్టణంలో కొన్ని వార్డులలో పరిశుభ్రతపై మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించాలని వారు తెలిపారు. దేవరకొండ పట్టాలని రాబోయే రోజులలో పార్టీలకు అతీతంగా పట్టణ అభివృద్ధి లక్ష్యంగా అధికారులు కౌన్సిలర్లు రాజకీయాలకతీతంగా పనిచేయాలన్నారు. రాబోవు రోజులలో దేవరకొండ పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామని ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. త్వరలో దేవరకొండ నందలి అన్ని వార్డులలో పర్యటించి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ఆధార్ సెంటర్ లు తక్కువగా వున్నాయని దీని వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు కౌన్సిలర్లు సమావేశం దృష్టికి తీసుకురాగా తహసీల్దార్ ని ఆధార్ సెంటర్ లు పెంచి ప్రజలకు ఇబ్బంది కాకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ రహత్ అలీ, పట్టణ కౌన్సిలర్లు, మునిసిపల్ మేనేజర్ ప్రశాంతి, ఇంజనీర్ రాజు, టి. పి. ఎస్. అంజయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ జాఫర్ అలీ, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## మూడు టన్నుల రేషన్ బియ్యం సీజ్ ఒకరి అరెస్ట్

వార్త మీరు శంషాబాద్మూడు టన్నుల రేషన్ బియ్యాన్ని సీజ్ ఒకరుని అరెస్ట్ చేసిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాశిల్దార్. మాచన రఘునందన్ హెచ్చరించారు. సోమవారం నాడు ఆయన శంషాబాద్ పోలీస్ స్టేషన్ వద్ద పట్టుబడ్డ బియ్యం ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడుతూ..శంషాబాద్ పరిధి లోని మిల్లులను తనిఖీ చేస్తానని చెప్పారు. కొన్ని రైస్ మిల్లులు రేషన్ బియ్యం దందా కు రుచి మరిగాయన్న సమాచారం ఉందన్నారు. వడ్ల మిల్లింగ్ మాటున రేషన్ బియ్యం ను దాచి,ఆ తర్వాత చేస్తున్న దందా ను గుట్టు రట్టు చేస్తానన్నారు. ఏ మిల్లు లో ఏమ్ చేస్తున్నారో విశ్వాస నీయ సమాచారం తనకు ఉందన్నారు. అలా రేషన్ తో దందా చేసే మిల్లులకు,దుకాణాలకు తాళం పడటం ఖాయం అని స్పష్టం చేశారు. ఎవరెవరు , ఏయే మిల్లులకు రేషన్ బియ్యం చేరవేస్తారో..వారిని పట్టుకోవడం తథ్యం అని చెప్పారు. రేషన్ తో దందా వల్ల అనవసరం గా యువత భవిత ఆగమ్య గోచరం అవుతోందని చెప్పారు.



## ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్కు అధునాతన లైట్ అండ్ సౌండ్ సిస్టం ప్రారంభం

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ జనవరి 29 ప్రతిష్టాత్మక ఉస్మానియాయూనివర్సిటీకి కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లైట్ అండ్ సౌండ్ సిస్టంను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, సోమవారం రాత్రి వైస్ చాన్సర్ ప్రొ. రవీందర్ యాదవ్, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, రిజిస్ట్రార్ పా . లక్ష్మీనారాయణ. సినీనటుడు సాయికుమార్ ఇతర అధ్యాపకులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. అంతకుముందు ఉస్మానియా యూనివర్సిటీ లో సింటేటిక్ అథ్లెటిక్ రన్నింగ్ ట్రాక్ మరియు ఆర్ట్స్ కళాశాల కు లేజర్ సౌండ్ సిస్టమ్ ను కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి తో కలిసి గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఒస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ రవీందర్ యాదవ్, సినీ నటుడు సాయి కుమార్,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న జాతీయ బాలికావారోత్సవాలు

చింతపల్లి, వార్తమిర్రర్ జనవరి 29

జాతీయ బాలికల వారోత్సవాల సందర్భంగా చింతపల్లి సీడీపీఓ లావణ్య కుమారి తీదేడు సెక్టార్ లోని ఘడియ గౌరారం గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి పడావో బేటి బచావో, బాలికల సంరక్షణ, లింగ నిష్పత్తి, బాలికల హక్కులు, కిశోరబాలికలకు రక్తహీనత రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహారం, చట్టాలు, సంక్షేమపథకాలు, బాల్యవివాహాల వలన జరిగే అనర్థాలు, మహిళా సాధికారత పై అవగాహణ,అదేవిధంగా 181, 1098, 100 హెల్ప్ లైన్ నెంబర్లపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో చింతపల్లి సీడీపీఓ లావణ్య కుమారి, సూపర్ వైజర్ అంజమ్మ, అంగన్వాడీ టీచర్ లక్ష్మి, వెంకటమ్మ, వీణ, సదాలక్ష్మి స్కూల్ టీచర్లు పాల్గొన్నారు.




## సికింద్రాబాద్ పార్లమెంట్ సీటును కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుంది... డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సీతాఫల్మండిలో బూతు స్థాయి సమావేశంలో డిప్యూటీ సీఎం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 29... సికింద్రాబాద్ పార్లమెంట్ సీటును కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీతో కైవసం చేసుకోవడం ఖాయమని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ధీమాను వ్యక్తం చేశారు. నామాల గుండు బీఎన్ఆర్ గార్డెన్ లో సికింద్రాబాద్ ఇన్ ఛార్జ్, కంటెస్టడ్ ఎమ్మెల్యే అదం సంతోష్ కుమార్ అధ్వర్యంలో జరిగిన సికింద్రాబాద్ బూత్ స్థాయి నాయకుల సమావేశానికి బట్టి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బట్టి మాట్లాడుతూ మతాలు, ప్రాంతాలకు అతీతంగా ప్రజలంతా కలసి మెలసి ఉండే ప్రాంతం సికింద్రాబాద్ అని తెలిపారు. ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు సహజమని ఇక్కడి ప్రజల సమస్యల పరిష్కారం కోసం కోసం కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పని చేయాలని సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ అన్యాయానికి గురైన విషయాన్ని గ్రహించి అందరినీ ఒప్పించి ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన ఘనత సోనియదేనని అన్నారు. కానీ 10ఏళ్ల పాటు ఒక కుటుంబం కబంధ హస్తాలలో రాష్ట్రం దోపిడీకి గురైందని, ఎట్టకేలకు ప్రజాస్వామ్య కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తెలిపారు. రాహుల్ గాంధీ ఈ దేశం ముఖ్యమని, ప్రజాస్వామ్యం ముఖ్యమని పోరాటం చేస్తున్నారని వివరించారు. దేశ సంపదంతా కొంత మంది ధనవంతుల అధీనంలోకి వెళ్లడాన్ని వ్యతిరేకిస్తూ పోరాటం చేస్తున్నారని, దేశ సంపద అంతా దేశ ప్రజలందరికీ చెందాలి అని రాహుల్ గాంధీ పాటు పడుతున్నారని వివరించారు. రాహుల్ కు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్న విషయాన్ని ప్రజలలోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ ప్రజలకు త్రాగు నీటిని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దే నని, కృష్ణా నది, గోదావరి, మంజీర, గండిపేట నుండి నగరానికి నీటిని తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, రకరకాల విద్యుత్ ప్రాజెక్టులు రాష్ట్రంలో కాంగ్రెస్ హయంలోనే ఏర్పాటయ్యాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధిని తామే చేసినట్లు అబద్ధాలు చెప్పుకోవడం తప్ప బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి ఏమి లేదని స్పష్టం చేశారు. దిగజారుడు మాటలు ఇకనైన బీఆర్ఎస్ నేతలు మానుకోవాలి హితవు పలికారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, పది లక్షల ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రారంభించామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆలోచన విదానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లాలని, బీఆర్ఎస్ పార్టీకి వేస్తే బీజేపీ కి వేసినట్లే నన్న విషయం ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు పోవాలని పిలుపునిచ్చారు. బీజేపీ కి వ్యతిరేకంగా మొదటి నుండి పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని వెల్లడించారు. సికింద్రాబాద్ కాంగ్రెస్ ఇంచర్జ్ ఆదమ్ సంతోష్ మాట్లాడుతూ సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానాన్ని గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం మనమంతా మరింత ఉత్సాహంతో పని చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో భరతమాత పూజ ఉత్సవం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 29

రాజానగర్ గ్రామంలో భరతమాత పూజ ఉత్సాహ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ధర్మ జాగరణ సమితి సభ్యులు తిరుకోవెల సురేందర్, నాగావత్ శ్రీనివాస్ మరియు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు...



## శ్రీ చైతన్య పాఠశాలలో క్యాట్ పరీక్ష నిర్వహణ

## విద్యార్థుల ప్రతిభ పట్ల హర్షం వ్యక్తం జేసిన ప్రిన్సిపాల్

వార్త మిర్రర్ ఇబ్రహీంపట్నం ప్రతినిధి జనవరి 29 మున్సిపల్ కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో సోమవారం పాఠశాల విద్యార్థుల జ్ఞానాన్ని మేధాశక్తిని పెంచడానికి క్యాట్ పరీక్ష నిర్వహించడం (నాలెడ్జ్ అసైన్మెంట్ టెస్ట్)జరిగింది. విద్యార్థులకు క్యాట్ పరీక్ష ను లెవెల్ 1,2 గా రెండు దాఫాలుగా విభజించి నిర్వహించారు. ఈ పరీక్షలో మొత్తం 113 మంది విద్యార్థులు పాల్గొనగా మొదటి లెవెల్ లో 63 మంది విద్యార్థులు విజయం సాధించగా, రెండవ లెవెల్ లో 40 మంది విద్యార్థులు విజయం సాధించి ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను ప్రేరేపించే ఈ క్యాట్ పరీక్షలో ఇంతమంది విద్యార్థులు తమ ఉత్తమ ప్రతిభను చూపి విజయం సాధించడం నిజంగా తమకు తమ పాఠశాలకు ఎంతో గర్వకారణమని అన్నారు.తమ పాఠశాలలో విద్యార్థులను చదువులలోనే కాకుండా మిగతా అన్ని రకాలుగా కూడా తాము ప్రోత్సహిస్తామని ఆయన అన్నారు. విద్యార్థులు చదువులో ముందుండి, భవిష్యత్తులో ఉన్నత శిఖరాల చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం సయ్యద్ ఖాసిం అలీ,అకాడమీ కోఆర్డినేటర్ రమేష్, డీన్ రాకేష్,సి బ్యాచ్ ఇంచార్జి శ్రీనివాస్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## చిట్యాల ఎస్ఐ గా సైదాబాబు

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల మున్సిపాలిటీ లో పోలీస్ స్టేషన్లో బాధ్యతల్లో ఉన్న ఇరుగు రవి నల్లగొండ కు బదిలీ కావడంతో నూతనంగా ఎస్సైగా బాధ్యతలు అందుకున్న ఎస్సై సైదాబాబు , సైదాబాబు చిట్యాల కు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు




## మంజూరు అయిన దళిత బంధు నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

### సిద్దిపేట అడిషినల్ కలెక్టర్ కి వినతిపత్రం అందజేసిన దళిత బంధు లబ్ధిదారులు

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి జనవరి 29సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు బెజ్జంకి మండలంలోని 23 గ్రామాల దళిత బంధు లబ్ధిదారులు సోమవారం రోజున శాంతియుత ధర్నా నిర్వహించటంజరిగింది.రెండవ విడత మంజూరు అయిన దళిత బంధు నిధులు సాధారణ అసెంబ్లీ ఎన్నికల నియమావళి-2023 అమలులో ఉన్నందున తాత్కాలికంగా నిలిపివేసిన సందర్భంలో ఎలక్షన్ కోడ్ ముందు 3 లక్షల రూపాయలు కలెక్టర్ గారి అకౌంట్ లోకి వచ్చిన సందర్భంలో మిగతా 7 లక్షలు కలిపి మొత్తం 10 లక్షల రూపాయలను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని, మంజూరు చేసి దళితులఅభ్యున్నతికి,సంక్షేమానికి కృషి చేయాలని కలెక్టరేట్ ముందు శాంతియుత ధర్నా నిర్వహించి,అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దళిత బంధు లబ్ధిదారులు పాల్గొన్నారు.



## సమ్మిరెడ్డి మృతికి యాజమాన్యానిదే పూర్తి బాధ్యత

మందమర్రి జనవరి 29: వార్త మిర్రర్ ప్రతినిధి

జీడికే 2 ఇంక్లైన్ గనిలో జనవరి 22న జరిగిన ప్రమాదంలో గాయపడి,సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన మైనింగ్ సర్దార్ సమ్మిరెడ్డి మృతికి సింగరేణి యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాలని ఎస్సీఎల్యూ(టిఎన్టియుసి)ప్రధాన కార్యదర్శి ఠాకూర్ మణిరామ్ సింగ్, ఉపాధ్యక్షుడు గద్దెల నారాయణలు డిమాండ్ చేశారు.సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ,ప్రమాదంలో గాయపడిన మైనింగ్ సర్దార్ సమ్మిరెడ్డి మృతి చెందడం బాధాకరమని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని వేడుకున్నారు. సమ్మిరెడ్డి మృతిని గని ప్రమాదంగా గుర్తించి, ఆయనకు కోటి రూపాయల నష్టపరిహారం చెల్లిస్తూ, ఆయన కుటుంబంలో ఒకరికి సూటబుల్ జాబ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రమాదంపై సరైన విచారణ నిర్వహించి,బాధ్యులను కఠినంగా శిక్షించాలన్నారు.

# గ్రామాలలో సర్పంచ్ లకు పెండింగ్ బిల్లుల టెన్షన్

**ఒక్కో గ్రామపంచాయతీలో లక్షలలో విడుదల కానీ బిల్లులు**

**ఆఫీసర్లు చెప్పిన దానికి ‘ఊ.**

**కొట్టకపోతే సర్పంచులకు షోకాజ్? నోటీసులు**

**సర్పంచ్ పదవీకాలం ముగియడంతో**

**స్పెషల్ ఆఫీసర్ల పాలన వద్దంటున్న సర్పంచ్ లు**

**పర్సన్ ఇన్చార్జిలుగా నియమించాలని సర్పంచుల డిమాండ్**

**పవర్? లేని పెత్తనం పేరుకే గ్రామ సర్పంచ్‌లు**










దేవరకొండ జనవరి 29 వార్త మిర్రర్ : సర్పంచ్ పదవీకాలం మరో రెండు రోజుల్లో ముగుస్తున్నా పెండింగ్ బిల్లులు విడుదల కాలేదు. దీంతో అభివృద్ధి పనులకు అప్పులు తీసుకొచ్చి ఖర్చు పెట్టిన సర్పంచ్ ల్లో ఆందోళన మొదలైంది. గడువులోగా బిల్లులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అలాగే పదవి బాధ్యతలని కొనసాగించాలని, స్పెషల్ ఆఫీసర్ల పాలన తీసుకు రావద్దంటున్నారు. కాగా ఇప్పటికే గ్రామ పంచాయితీ ఎన్నికల ప్రక్రియ పూర్తికావాల్సి ఉంది. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండడంతో సర్పంచ్ ఎన్నికలను తర్వాత నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తుంది. గ్రామపంచాయతీల పదవి కాలం ఈ నెలాఖరుతో ముగియనుంది. ప్రభుత్వం పర్సన్ ఇన్చార్జ్ లుగా కొనసాగిస్తారా, లేక ప్రత్యేక అధికారులు నియమిస్తారన్న దానిలో సందిగ్ధత నెలకొంది. దేవరకొండ నియోజకవర్గ పరిధిలో సుమారుగా 214 గ్రామ పంచాయితీలు ఉన్నాయి. గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులు ఎప్పుడు వస్తాయని సర్పంచులు ఆందోళనలో పడ్డారు. తమ పదవి కాలం పూర్తి కావస్తోంది బిల్లులు వస్తాయా..!. అప్పులు చెల్లిస్తామా..!లేదా అని ఆవేదన చెందుతున్నారు. పదవి కాలం పూర్తయ్యే లోపు బిల్లులు రాకపోతే అంతే సంగతులు అని మదనపడుతున్నారు. వాస్తవంగా ఇప్పటికే గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తి కావాల్సి ఉంది. అయితే ఏప్రిల్, మే నెలలో సాధారణ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ ప్రక్రియ పూర్తయ్యాక పంచాయతీ ఎన్నికలను నిర్వహించా లన్న ఆలోచనలో ప్రభుత్వం ఉంది. దీంతో ఈ ఎన్నికలకు బ్రేక్ పడింది. దీంతో అప్పటివరకు ప్రస్తుత సర్పంచ్ లనే పర్సన్ ఇన్చార్జులుగా కొనసాగిస్తారా లేక ప్రత్యేక అధికారులను నియమిస్తారన్నా విషయాన్ని ప్రభుత్వం తేల్చుకోకపోవడంతో ప్రస్తుత సర్పంచ్ లో ఉత్కంఠ నెలకొంది సర్పంచ్ ఎన్నికలు ఇప్పట్లో లేనట్లే తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఇప్పట్లో లేనట్టేనని తెలుస్తోంది. ఫిబ్రవరి 1తో సర్పంచులు, ఉప సర్పంచు లు వార్డు మెంబర్ల పదవి కాలం ముగియనుంది. కానీ ఇంకా ఎన్నికల షెడ్యూల్ విడుదల కాలేదు. 2019లో జనవరి 1న నోటిఫికేషన్ వెలువడగా అదే నెల 21,25,30 తేదీల్లో ఎలక్షన్స్ జరిగాయి. కానీ ఈసారి ఇప్పటివరకు ఎలాంటి హడావుడి లేదు. దీంతో ఫిబ్రవరి 1 నుంచి పంచాయతీల్లో ప్రత్యేక కార్యదర్శులు బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది.ప్రత్యేక అధికారుల నియామకానికి సంబంధించి ఈ నెల 29న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలుస్తోంది. వచ్చేనెల 1న సర్పంచుల పదవీకాలం ముగుస్తున్నందున అంతకంటే ముందే ప్రత్యేక అధికారులు గ్రామాలను సందర్శించి రికార్డులను స్వాధీనం చేసుకోవాలి ఆయా పంచాయతీలపై అవగాహన పెంచుకోవాలని ప్రభుత్వం నిర్దేశించినట్లు తెలుస్తోంది. గ్రామాలకు వీరే ప్రత్యేక అధికారులు::::తాహాసిల్దార్లు, ఎంపీడీవోలు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీరాజ్ ఇంజనీర్లు గ్రామీణ నీటి సరఫరా శాఖ (మిషన్ భగీరథ) సహాయ ఇంజనీర్లు, సమగ్ర శిశు అభివృద్ధి సేవా సంస్థ (ఐసిడిఎస్) సూపర్వైజర్లు, మండల విద్యాధికారులు, వ్యవసాయ అధికారులు, పశు వైద్యాధికారులు, ఆరోగ్యశాఖ సూపర్వైజర్లు, ఉద్యాన అధికారులు, ఉప తహసిల్దార్లు రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, మండల సూపరింటెండెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు, టైపిస్టులు, గెజిటెడ్ హెడ్మాస్టర్లు హెద్యాస్టర్లు, స్కూల్ అసిస్టెంట్ల ను నియమించినట్లు తెలుస్తోంది.గ్రామాలలో రిజర్వేషన్లు కొనసాగుతాయా? :దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా పంచాయతీల్లో ఫిబ్రవరి 01 నాటికి సర్పంచ్ తో సహా కార్యవర్గం కొలవు తీరాయి. వీరి పదవి కాలం ఫిబ్రవరి 1తో ముగియనున్నది. నిబంధనల ప్రకారం ఈ లోగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసి ఫలితాలు ప్రకటించాల్సి ఉంటుంది. నిజానికి పదవి కాలం ముగియడానికి మూడు నెలల ముందుగానే ఎన్నికల ప్రక్రియ ప్రారంభించాల్సి ఉంటుంది. అయితే అసెంబ్లీ ఎన్నికల కారణంగా ఇప్పటికే ఈ ప్రక్రియ అలస్యమైనట్లు తెలుస్తోంది.రిజర్వేషన్ల సంగతేంటో..? రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో గ్రామపంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లు మారుతాయా? లేక పాత రిజర్వేషన్లనే కొనసాగి స్తారా? అనే సందిగ్ధత నెలకొంది. నిజానికి పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లనే యధాతథంగా కొనసాగించాలి. కాని కొత్త ప్రభుత్వం చట్ట సవరణ చేస్తే రిజర్వేషన్లు మారవచ్చు...పవర్? లేని పెత్తనం పేరుకే సర్పంచ్‌లు..గత ప్రభుత్వ నిర్లక్ష్యాలతో సర్పంచులు ఊరిలో ఒక నల్లా పెట్టించలేరు.. ఒక స్ట్రీట్? లైటు వేయించలేరు.. ఒక రేషన్?కార్డు ఇప్పించలేరు.. ఒక పింఛన్? రాయించలేరు. ఆఖరికి మోరీల నుంచి బురద కూడా తీయించలేరు! అన్నిట్లా రాష్ట్ర సర్కారుదే పెత్తనం. ప్రభుత్వం తరఫున ఆఫీసర్లదే పెద్దరికం. ఆఫీసర్లు చెప్పిన దానికి ‘ఊ..’ కొట్టకపోతే షోకాజ్? నోటీసులు.. ఇంకేమన్నా అంటే పదవి ఊస్టింగ్. సర్పంచుల చేతుల్లో పవర్, పైసలు రెండూ లేకుండా పోయాయి. కేంద్రం ఇచ్చే ఈజీఎస్ ఫండ్స్?తో ఊళ్లలో రైతువేదికలు, శ్మశాన వాటికలు, విలేజ్? పార్క్?లు, డంపింగ్‌యార్డులను నిర్మించే బాధ్యతను సర్పంచులపై పెట్టారు. మురికి నీటి కాల్వలు, బురద ప్రాంతాల్లో చల్లే బ్లీచింగ్ పౌడర్ సంచులను కూడా పైనుంచి కొని పంపిస్తున్నారు. బస్తాల సంఖ్య ఆధారంగా కంపెనీకి చెక్కులు రాసి పంపించాలని సర్పంచ్‌లపై ఒత్తిడి తెస్తున్నారు. కంపెనీ ఏదైనా, క్వాలిటీ లేకపోయినా సర్పంచులు ఏం చేయలేని పరిస్థితి.



## మైనింగ్ సర్దార్ సమ్మిరెడ్డి కుటుంబానికి న్యాయం చేయాలి

మందమర్రి జనవరి 29: వార్త మిర్రర్ ప్రతినిధి

జీడికే 2 ఇంక్లైన్ గనిలో ప్రమాదానికి గురై, సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ, మృతి చెందిన మైనింగ్ సర్దార్ సమ్మిరెడ్డి కుటుంబానికి సింగరేణి యాజమాన్యం న్యాయం చేయాలని మైనింగ్ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్(ఎంటిఎస్ఏ) కేంద్ర కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కారుకూరి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఆదివారం రాత్రి సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో సమ్మిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి,వారికి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గని ప్రమాదంలో గాయపడిన మైనింగ్ సర్దార్ సమ్మిరెడ్డి మరణించడం బాధాకరమని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామన్నారు. సమ్మిరెడ్డి కుటుంబానికి సింగరేణి యాజమాన్యం రెండు కోట్ల రూపాయల నష్టపరిహారం చెల్లిస్తూ,ఆయన కుటుంబంలో ఒకరికి సూటబుల్ జాబ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ విషయమై శనివారం చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి దృష్టికి ఫోన్ ద్వారా తీసుకు వెళ్ళడం జరిగిందని, దానిపై ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. సమ్మిరెడ్డి మృతి పై పై సింగరేణిలో గెలిచిన ఏఐటీయూసీ, ఐఎన్టియుసి సంఘాలు స్పందించకపోవడం శోచనయమని, కార్మికుని కుటుంబానికి న్యాయం జరిగేలా గెలిచిన సంఘాలు ముందుకు రావాలని కోరారు.



## టీఎన్జీఓ మండల యూనిట్ అధ్యక్షుడిగా సుమన్

మందమర్రి జనవరి 29: వార్త మిర్రర్ ప్రతినిధితెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్(టిఎన్జిఓ) యూనియన్ మండల యూనిట్ నూతన అధ్యక్షునిగా ఏ సుమన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.యూనియన్ జిల్లా శాఖ ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎన్నికల అధికారి బి శ్రావణ్ కుమార్ పర్యవేక్షణలో మండల నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఏ సుమన్, ఉపాధ్యక్షుడిగా బిక్షపతి, కార్యదర్శిగా సిహెచ్ సతీష్,సంయుక్త కార్యదర్శి(మహిళ)గా జి విద్యాలత, కార్యనిర్వహక కార్యదర్శిగా ఏ కిషోర్, కోశాధికారిగా ఏ సురేష్, ప్రచార కార్యదర్శిగా ప్రసన్న కుమార్, ఈసి సభ్యులుగా వి విజయలక్ష్మీ,జి అమరేందర్ లు ఎన్నికయ్యారు. అనంతరం ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యుల సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా టిఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు గడియరం శ్రీహరి,జిల్లా కార్యదర్శి భూముల రాంమోహన్,జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపు లు హాజరై, నూతన కమిటీ సభ్యులను శాలువా,పూలమాలలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఎన్నికలను ఏకగ్రీవంగా, సజావుగా నిర్వహించిన ఎన్నికల అధికారి బి శ్రావణ్ కుమార్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో టిఎన్జిఓ సభ్యులు ప్రభు, మోసిన్, సునీత, తిరుపతి, బి బీరయ్య, పద్మజా,కేజియా, ఎన్ రాజేష్, కే ప్రశాంత్, ఎం నరేష్ లు పాల్గొన్నారు



## ఆరుట్లలో పలు అభివృద్ధి పనులకు నిర్మాణ పనులు ప్రారంభం

### సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి జనవరి 29

ఆరుట్ల గ్రామాభివృద్ధికి కంకణ బద్ధులై పనిచేస్తూ ప్రణాళికలు తయారు చేసి అభివృద్ధి లో ముందు వరుసలో నిలపడం జరిగిందని ఆరుట్ల గ్రామ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.సోమవారం రోజున ఆరుట్ల గ్రామంలో వాటర్ షెడ్ నిధులు 10 లక్షలు గ్రామ పంచాయతీ నిధులు 20 లక్షల రూపాయలతో బస్ షెల్టర్ మరియు సీసీ రోడ్లకు శంకుస్థాపనలు చేయడం జరిగింది. ఈ సంధర్భంగా సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పాలకమండలి అధికారులు గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని దశల వారీగా అభివృద్ధి పథంలో నిలిపినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో అధిక నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాండాల జంగయ్య గౌడ్, ఎంపీటీసీలు కావలి శ్రీనివాస్, చీరాల రమేష్, వార్డు మెంబర్లు చీమర్ల గాలమ్మ, నూకం మమత, దూసరి రమేష్, ఎండీ సద్దాం, రావుల కవిత, జంగయ్య, మానిపాటి వెంకటేష్, రావుల అండాలు, భాషయ్య, ఎన్నిధుల స్వప్న, సురేష్, పంబాల శివ,ప్యాక్స్ డైరెక్టర్ కొంగర జనార్దన్ రెడ్డి, విలేజ్ సెక్రెటరీ వెంకటేష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## మంచినీటి సమస్య పై తగు చర్య తీసుకోండి

### హెచ్ఎమ్డబ్ల్యూఎస్ అధికారులకు

### ఫిర్యాదు చేసిన మున్సిపల్ చైర్మన్ కాంటేకర్ మధుమోహన్

తుక్కుగూడ వార్త మిర్రర్ ప్రతినిధి జనవరి 29 : రానున్న వేసవికాలాని దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ వ్యాప్తంగా ఉన్నటువంటి మంచినీటి సమస్యలను తొలగించాలి అని హెచ్ ఎం డబ్ల్యు అధికారులకు ఫిర్యాదు చేసిన మున్సిపల్ చైర్మన్ తుక్కుగూడ మున్సిపాలిటీ రెండో వార్డులో పర్యటించిన తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్మన్ రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని రావిరాల రెండవ వార్డులో మంచి నీటి సమస్యలను హెచ్ఎమ్డబ్ల్యూఎస్ అధికారులతో గుర్తించి వాటిని పూర్తిగా తొలగిస్తామని చైర్మన్ కంటే కార్ మధుమోహన్ తెలిపారు కార్యక్రమంలో హెచ్ఎమ్డబ్ల్యూఎస్ ఏఈ గోపాల్ గోపాల్,వాటర్ మెన్ కృష్ణ స్థానిక కాలనీవాసులు ఉన్నారు



## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బొమ్మగాని ధర్మ బిక్షం గౌడ్ల విగ్రహ ఆవిష్కరణ కొరకు భూమి పూజ

కొండ మల్లేపల్లి జనవరి 29 వార్త మిర్రర్ కొండమల్లేపల్లి మండల పరిధిలోని చిన్నఆడిశర్లపల్లి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బొమ్మ గాని ధర్మభిక్షం గౌడ్ విగ్ర ఆవిష్కరణ కొరకు చిన్న అడిశర్లపల్లి గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించబడింది అనంతరం జమీందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా సర్ధార్ సర్వాయి పాపన్న చేసిన పోరాటాన్ని నిరంకుశ పాలను ఎదిరించి బిలాషాపూర్ కేంద్రంగా రాజ్యాన్ని స్థాపించిన తెలంగాణ విప్లవ జ్వాల అని స్మరించుకుంటూ దివంగత వీరి సేవలను గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ గీతా సంఘాల సమన్వయ కమిటీ జిల్లా చైర్మన్ డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, పిఎసిసి చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, కడారి అంజయ్య యాదవ్, మేకల శ్రీనివాస్ యాదవ్, దస్రు నాయక్, కొండమల్లేపల్లి ఎస్సై వీరబాబు, సర్పంచ్ గడ్డం శ్రీరాములు, కొండమల్లేపల్లి సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, పీఏపల్లి మండల గౌడ సంఘం అధ్యక్షుడు ఇంద్రకంటి ఈదయ్య గౌడ్, చందంపేట గౌడ సంఘం అధ్యక్షుడు కుంభం బాలచందర్ గౌడ్, ఇమ్మడి అంజయ్య, గాధగోని వెంకన్న, పందుల వెంకటయ్య, చిన్న మారయ్య, బోడిగే శంకర్ గౌడ్, బోడిగే రమేష్, వీరమల ఎల్లయ్య, కుంభం యాదగిరి, చనగోని గణేష్ పందుల శివ వీరమల్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు..



## మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలి

మందమర్రి జనవరి 29: వార్త మిర్రర్ ప్రతినిధి మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ లేకపోవడంతో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని ప్రజల సౌకర్యార్థం మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జ్ బత్తుల సతీష్ బాబు, నాయకులు వేముల శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో మండల ఎంపిడిఓ పి శశికళ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలం, పట్టణంలో అగ్ని ప్రమాదం సంబంధించినప్పుడు ఫైర్ స్టేషన్ అందుబాటులో లేకపోవడంతో తీవ్రంగా ఆస్తి నష్టం సంభవిస్తుందని తెలిపారు. మండలంలో అగ్ని ప్రమాదం సంభవిస్తే సుమారు 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న మంచిర్యాల, బెల్లంపల్లి పట్టణాల లోని ఫైర్ స్టేషన్లపై ఆధార పడాల్సి వస్తుందని,అక్కడ నుండి ఫైర్ ఇంజన్ లు వచ్చేలోపు పెద్ద ఎత్తున ఆస్తి నష్టం జరుగుతుందన్నారు. ఇటీవల పట్టణ మార్కెట్ ప్రాంతంలో సెలూన్ షాప్ లో అగ్ని ప్రమాదం జరిగితే స్థానికులు స్పందించి మంటలను అదుపులోకి తీసుకు వచ్చారని,ఆ తర్వాతనే ఫైర్ ఇంజన్ వచ్చిందన్నారు.మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఉండి ఉంటే సరైన సమయానికి ఫైర్ ఇంజన్ చేరుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇప్పటికైనా అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు పెద్ద ఎత్తున ఆస్తి నష్టం,ప్రాణ నష్టం జరగకుండా ఉండేందుకు మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు స్పష్టం చేశారు.



## హాకీ క్రీడాకారులకు ఘన సన్మానం

మందమర్రి జనవరి 29: వార్త మిర్రర్ ప్రతినిధి

కోలిండియా ఇంటర్ కంపెనీ హాకీ టోర్నమెంట్ సింగరేణి సంస్థ గోల్డ్ మెడల్ సాధించగా, ఈ జట్టులో సభ్యులైన ఏరియా లోని కేకే 5గని సీనియర్ మైనింగ్ సర్దార్ ఎస్ శివ కృష్ణ,అదే గనికి చెందిన బదిలీ వర్కర్ ఎస్ కిరణ్ లను సోమవారం ఏరియా జిఎం కార్యాలయంలో ఏరియా జిఎం ఏ మనోహర్ శాలువాతో ఘనంగా సన్మానించి, ప్రశంస పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఏరియా జిఎం మనోహర్ మాట్లాడుతూ,కోలిండియా ఇంటర్ కంపెనీ హాకీ టోర్నమెంట్ జనవరి 18 నుండి జనవరి 21 వరకు భూపాలపల్లి లో నిర్వహించగా, ఈ టోర్నమెంట్లు సింగరేణి సంస్థ గోల్డ్ మెడల్ గెలుపొందిందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏరియా రక్షణ అధికారి ఎం రవీందర్,ఏఐటీయూసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, కేకే ఓసిపి ప్రాజెక్ట్ అధికారి రమేష్, ఆర్కే ఓసిపి ప్రాజెక్ట్ అధికారి గోవిందరావు, క్రీడల గౌరవ అధ్యక్షుడు ఎం కార్తీక్,సింగరేణి అధికారుల సంఘం ఏరియా కోశాధికారి సంధ్యారాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## పిల్లలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, జనవరి 29:-(నవ భూమి ప్రతినిధి)మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ క్రైరలి స్కూల్ లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన పిల్లలకు బహుమతులు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సోమవారం అందజేశారు. అనంతరం వరంగల్ వారు రూపొందించిన బ్లడ్ బ్యాంక్ కి సంబంధించిన లెట్స్ యునైట్ టూ సేవ్ లైవ్స్అప్లికేషన్ ప్రారంభించారు. రక్తదానం కై అప్లికేషన్ ప్రారంభించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జనయేత్రి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్, కౌన్సిలర్ ఫర్జానా మొయిజ్, స్కూల్ హెచఎం అహ్మద్, కాంగ్రెస్ నాయకులు బాలు, బిఎల్ఆర్ బ్రదర్స పాల్గొన్నారు.





## అలరించిన బొమ్మల కొలువు

మందమర్రి జనవరి 29: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణి ఏరియా లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షురాలు ఏ సవిత మనోహర్ అధ్యక్షతన పట్టణంలోని ఇల్లందు క్లబ్ లో సోమవారం నిర్వహించిన బొమ్మల కొలువు కార్యక్రమం వీక్షకులను విశేషంగా అలరించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగరేణి సిఎండి ఎన్ బలరాం సతీమణి శారద బలరాం,ఆపరేషన్స్,ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ ఎన్వికే శ్రీనివాస్ సతీమణి కళ్యాణి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన నృత్యాలు, నాటికలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల, ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా జిఎం సతీమణి రాధా కుమారి సంజీవరెడ్డి, ఎస్టిపిపి జిఎం సతీమణి భవాని బసివి రెడ్డి, క్లబ్ కార్యదర్శి కావ్య, జాయింట్ కార్యదర్శి శ్రీవాణి, కోశాధికారి కవిత, ఆటల కార్యదర్శి ఊర్మిళ, సభ్యులు సుప్రియ, సుల్తానా లు పాల్గొన్నారు.



## కుల గణనతో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు

మందమర్రి జనవరి 29: వార్త మిర్రర్ ప్రతినిధి కుల గణనతోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయని ఆది జాంబవంతుల కమిటీ అధ్యక్షుడు వాసాల శంకర్, ప్రధాన కార్యదర్శి బెదునూరు శంకర్, కొలుగూరి విజయకుమార్ లు అన్నారు.సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ, కుల గణన నిర్వహించేందుకు ప్రభుత్వం తీర్మానించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వాలు కుల గణను విస్మరించాయని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలల లోపే ఇలాంటి నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని తెలిపారు.దేశవ్యాప్తంగా ఇప్పటికే పలు రాష్ట్రాలలో కుల,జన గణన చేపట్టారని, దీనితో జనాభా ఆధారంగా సంక్షేమం తోపాటు రాజకీయంగా సైతం అన్ని వర్గాల ప్రజలు రాణించే అవకాశాలు ఉంటాయన్నారు.త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞత సభ సైతం నిర్వహిస్తామని తెలిపారు. అదేవిధంగా స్వరాష్ట్ర సాధన కోసం జేఏసి చైర్మన్ గా అనేక పోరాటాలు చేసి,ఉద్యమ భావవ్యాప్తికి విశేషంగా కృషి చేసిన తెలంగాణ జన సమితి అధ్యక్షుడు, మాజీ ప్రొఫెసర్ కోదండరాం కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం శుభ పరిణామమని, ఇది ఉద్యమ నాయకుడికి దక్కిన గౌరవంగా వారు పేర్కొన్నారు. గత ప్రభుత్వం కోదండరాం ను అణిచి వేస్తే,కాంగ్రెస్ ప్రభుత్వం పదవితో సత్కరించడం హర్షనియమని, తెలంగాణ ఉద్యమకారులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని తెలిపారు. బిఆర్ఎస్ అగ్ర నాయకులు కోదండరాం కు పదవి ఇవ్వడాన్ని విమర్శించడం సరైనది కాదన్నారు. పదవీ కట్టబెట్టిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## వాకిటి మల్లయ్య మృతి బాధాకరం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి



చింతపల్లి, వార్తమిర్రర్ జనవరి 29చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన వాకిటి మల్లయ్య మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు.సోమవారం మల్లయ్య మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట అనంతుల మల్లేష్,మాజీ సర్పంచ్ ఆలంపల్లి వెంకటయ్య, కూన వెంకటయ్య,వాకిటి శ్రీశైలం,వాకిటి జంగయ్య, తదితరులున్నారు.



## జాతీయ పుడమి సేవా రత్న పురస్కార గ్రహీత సర్పంచ్ నగేష్ ని ఘనంగా సన్మానించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 29 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఆత్మకూరు గ్రామ సర్పంచ్ గా విశేష సేవలు అందించి జాతీయ పుడమి సాహితీ వేదిక ద్వారా ఇటీవల పుడమి సాహితీ వేదిక సేవా రత్న పురస్కారాన్ని అందుకున్న సర్పంచ్ జన్నాయికోడె నగేష్ ని అభినందించి సన్మానించిన ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గ శాసన సభ్యులు బీర్ల అయిలయ్య. అదేవిధంగా శ్రీరామలింగేశ్వర నాట్య కళా మండలి తరపున నాటక రంగంలో విశేష ప్రతిభ కనబరిచి ఉత్తమ నాటక రత్న పురస్కారం అందుకున్న పైళ్ళ దామోదర్ రెడ్డిని మరియు నేడు శ్రీ రామ లింగేశ్వర స్వామి దేవస్థాన నూతన చైర్మన్ గా ఎన్నికైన గుండెగాని ఐలయ్యలను కూడా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



## కోరుట్ల లో "ముద్ర" దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, జనవరి 29.

ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా పత్రికలు పనిచేస్తూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, ముద్ర దిన పత్రిక అనతి కాలంలోనే ప్రజల అభిమానాన్ని చూరగొన్నదని నర్సింగరావు ప్రశంసించారు. జగిత్యాల జిల్లా కోరుట్ల జువ్వాడి భవన్ లో సోమవారం ముద్ర దిన పత్రిక %--% 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను జువ్వాడి నర్సింగరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియచేశారు. నేటి సమాజంలో ప్రజలకు ప్రతి విషయాన్నీ సమాచార రూపంలో అందించేది పత్రికలే అని, పత్రికల్లో పని చేసే జర్నలిస్టులకు, పత్రికలకు కూడా స్వేచ్ఛ కావాలని, ఎవరికి భయపడకుండా, ధైర్యంగా వార్తలు రాసి నిజనిజాలను నిగ్గు తేర్చాల్సిన అవసరం పాత్రికేయులపై ఉందన్నారు. కొన్ని పత్రిక యాజమాన్యాలు పాత్రికేయులను తమకు అనుకూలంగానే వార్తలు రాయించుకునే పరిస్థితి నెలకొనడం అత్యంత బాధాకరమని అన్నారు. జర్నలిస్టులకు స్వయం ప్రతిపత్తి ఇవ్వకుండా కొన్ని యాజమాన్యాలె నియంత పోకడలు పోవడం విచారకరమన్నారు. ముద్ర దినపత్రిక ఏలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా సమన్యాయంగా ప్రజలకు అత్యంత వేగంగా సమాచారం అందించడంలో ముందుందని అభినందించారు. ఈ కార్యక్రమంలో ముద్ర దినపత్రిక కోరుట్ల రిపోర్టర్ గుడిసె కోటేష్, సీనియర్ ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా పాత్రికేయులు చిలివేరి లక్ష్మీరాజం, అల్లె రాము, ఉరుమడ్ల శ్రీను, పెడిమల్ల రాజు, మిట్టపెల్లి రమణ, బాలె అజయ్, మదన్ కౌన్సిలర్ సంగ లింగం, నాయకులు తిరుమల గంగాధర్, నెమూరి భూమయ్య, ఆడెపు మధు, ఎం. ఎ. నయీం, చిటిమెల్లి రంజిత్ శ్రీరాముల అమరేందర్ తధితరులు పాల్గొన్నారు.



## రాయికల్ మున్సిపల్ లో ముసలం అవిశ్వాస తీర్మానానికి జగిత్యాల జిల్లా కలెక్టర్ కు పిర్యాదు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 29

జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపల్ లో ముసలం మొదలైంది. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లపై సొంత పార్టీకి చెందిన మెజార్టీ కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానానికి జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషను కలిసి ఫిర్యాదు చేశారు. 2018 లో రాయికల్ మేజర్ గ్రామపంచాయతీ గా ఉండగా అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపాలిటీగా ఏర్పాటు చేస్తూ గెజిట్ జారీ చేసింది. అప్పటినుండి ప్రత్యేక అధికారిని పరిపాలనాధికారిగా నియమించింది. 2020 లో మున్సిపల్ ఎన్నికల్లో 12 వార్డ్ లు గా ప్రకటించారు. 12 వార్లకు ఎన్నికల్లో బిఆర్ఎస్ 10,బిజెపి 1,కాంగ్రెస్ 1, కౌన్సిలర్ స్థానాల్లో గెలుపొందాయి. అధికంగా 10 స్థానాల్లో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు గెలుపొందడంతో మెజార్టీ సభ్యులు ప్రస్తుతం చైర్మన్ మోర హనుమాన్లు, వైస్ చైర్మన్, గండ్ర రమాదేవిని ఎన్నుకున్నారు. నాలుగు సంవత్సరాలు పరిపాలన బాగానే సాగింది సోమ వారం రోజు రాయికల్ మున్సిపాలిటీలకు చెందిన ఎనిమిది మంది వార్డ్ కౌన్సిలర్లు అవిశ్వాసం తెలుపుతూ, సొంత పార్టీ చెందిన మెజార్టీ సభ్యులు జగిత్యాల జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో మాకల కాంతారావు, తురగ శ్రీధర్, శ్రీరాముల సువర్ణ, మారం పెల్లి సాయి కుమార్, మహేష్ గౌడ్, కన్నాక మహేందర్, అనుమల్ల దివ్య, అన్వర్ బేగం ఉన్నారు.




## పెండింగ్ బిల్లులు చెల్లించాలి సర్పంచుల ఆత్మహత్యలు నివారించాలి సర్పంచ్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి 29

చౌటుప్పల్ మండలం కేంద్రం లో సర్పంచ్ ఫోరమ్ ఆధ్వర్యంలో నారాయణపురం, చౌటుప్పల్ సర్పంచులు కలిసి ఎన్ హెచ్ 65 హైవేపై మహా ధర్నా నిర్వహించడం జరిగింది. సర్పంచ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వానికి, మంత్రివర్గానికి, శుభాకాంక్షలు తెలియ చేస్తూ గత కొన్ని నెలలుగా పెండింగ్ లో ఉన్న క్రీడా ప్రాంగణము,రైతు వేదికలు స్మశాన వాటికలు నూతన గ్రామపంచాయతీ భవనాలు నిర్మించిన వాటికి నిధులు త్వరగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కొన్ని నెలలుగా గ్రామపంచాయతీలో పెండింగ్ లో ఉన్న ఎస్ ఎఫ్ సి నిధులను మంజూరు చేయలని కోరారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన సిసి రోడ్లు, గ్రామంలో బీటీ రోడ్లు లింకు రోడ్లు మంజూరు అయినవి. ఆ పనులు పూర్తయ్యేలా చూడాలి. జనవరి 31న సర్పంచుల కాల పరిమితి అయిపోతుంది. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే వరకు గ్రామములో గ్రామపంచాయతీలో సర్పంచిగా కొనసాగే విధంగా అవకాశం ఇవ్వాలని స్పెషల్ ఆఫీసర్ ను పెట్టిన ఎన్నికలు జరిగే వరకు గ్రామపంచాయతీలో గౌరవం ఉండే విధంగా అధికారం ఇవ్వాలి డిమాండ్ చేశారు. కరోనా సమయంలో జరిగిన ఆటంకాల వలన రెండు సంవత్సరాల కాలం వృధా అయినందున అభివృద్ధి చేయలేకపోతున్నాము. ప్రస్తుతం సర్పంచుల పదవి కాలం ఒక సంవత్సరం పొడిగించాలని ప్రభుత్వానికి కోరారు. గత ప్రభుత్వం బిల్లులు చెల్లింపు చేయక ఎంతోమంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం బిల్లులు సకాలంలో చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్, సర్పంచ్ ఫోరం చౌటుప్పల్ మండలం అధ్యక్షుడు మునగాల ప్రభాకర్ రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొలను శ్రీనివాస్ రెడ్డి, బాతరాజు సత్యం, బురుగు చంద్రకళ, కాయితి రమేష్ గౌడ్, వాకిటి భూపాల్ రెడ్డి, చౌట వేణు, వెలువర్తి యాదగిరి, వివిధ గ్రామ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



# సినిమా





## కోటి టికెట్లు తెంచిన హనుమాన్

టాలీవుడ్ చరిత్రలో కొన్నేళ్ల పాటు చెప్పుకునే సక్సెస్ అంటే హనుమాన్ చిత్రానిదే. చిన్న సినిమాగా మొదలై ఎవ్వరు ఊహించని పెద్ద స్థాయికి వెళ్ళిపోయింది ఆ చిత్రం.సంక్రాంతికి రిలీజ్ అయిన భారీ చిత్రం గుంటూరు కారంని కూడా వెనక్కి నెట్టి ఆ సినిమా మెగా బ్లాక్ బస్టర్ గా అవతరించింది. విడుదల రెండు వారాలు దాటినా హనుమాన్ జోరు ఇంకా తగ్గలేదు. మూడో వీకెండ్లోనూ హౌస్ ఫుల్ కలెక్షన్లతో రన్ అవుతోంది.అన్ని ఏరియాల్లోనూ మిడ్ రేంజ్ సినిమాల్లో కొత్త రికార్డులు నెలకొల్పుతూ సాగుతోంది హనుమాన్. తాజాగా హనుమాన్ ఒక గొప్ప ఘనతను అందుకుంది. ఈ సినిమా ఫుట్ ఫాల్స్ కోటి మార్కును అందుకున్నాయి.హనుమాన్ సినిమా రేంజికి కోటి మంది థియేటర్ కు వెళ్లి సినిమా చూశారంటే చాలా పెద్ద విషయమే. స్టార్ కాస్ట్ లేకుండా మీడియం బడ్జెట్లో సినిమాకు.. ఈ స్థాయిలో ఫుట్ ఫాల్స్ రావడం అసాధారణ ఘనతే. అయితే హనుమాన్ రన్ ఇంకా అయిపోలేదు. ఇంకో రెండు వారాలు బాగా ఆడే సంకేతాలు కనిపిస్తున్నాయి. పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమా స్ట్రాంగ్ గా రన్ అవుతోంది. కాబట్టి సినిమా ఫుల్ రన్ అయ్యేసరికి ఇంకో 50 లక్షల మందిని థియేటర్లకు రప్పించినా ఆశ్చర్యం లేదు. వరల్డ్ వైడ్ ఈ సినిమా వసూళ్లు 300 కోట్ల మార్కుకు చేరువగా ఉండడం విశేషం. తేజ సజ్జ హీరోగా ప్రశాంత్ వర్మ రూపొందించిన ఈ చిత్రాన్ని నిరంజన్ రెడ్డి నిర్మించారు.

## యుద్ధం చేసే రాముడు రావాలి



యుద్ధం చేసే రాముడు రావాలి'వలయం, గ్యాంగ్‌స్టర్ గంగరాజు' వంటి సినిమాలతో మాస్ హీరోగా లక్ష్ చదలవాడ అందరినీ ఆకట్టుకున్నారు. లేటెస్ట్‌గా మరో మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ 'ధీర'తో ఆడియెన్స్ ముందుకు రాబోతున్నారు. ఈ మూవీని చదలవాడ బ్రదర్స్ సమర్పణలో శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర బ్యానర్ పై పద్మావతి చదలవాడ నిర్మిస్తున్నారు. విక్రాంత్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్నారు. రీసెంట్‌గా మేకర్స్ రిలీజ్ చేసిన ట్రైలర్‌కి విశేష స్పందన లభిస్తోంది. ఈ ట్రైలర్‌లోని విజువల్స్, డైలాగ్స్, హీరోకి ఇచ్చిన ఎలివేషన్స్, లవ్, యాక్షన్ ఇలా అన్ని అంశాలు హైలెట్ అవుతున్నాయి. 'ఈ మనిషి బ్రెయిన్ ఉంది చూడు అది వెరీ డేంజరస్'.. అనే డైలాగ్స్‌తో ట్రైలర్ స్టార్ట్ అవుతుంది. 'రాజ్ గురుని మన అటాక్ నుంచి కాపాడాలంటే.. రథం నడిపే కృష్ణుడితో పాటు.. యుద్ధం చేసే రాముడు రావాలి.. ఎవడైనా ఉంటాడా?' అనే డైలాగ్‌తో హీరో ఇంట్రడక్షన్ ఇవ్వడం అదిరిపోయింది. హీరోని చూపించిన తీరు ఆకట్టుకుంటుంది. 'నేను యుద్ధం చేయడం ఏంట్రా.. యుద్ధమే మిమ్మల్ని వెంటాడుతూ వేటాడుతూ వస్తోంది.. రూ. 25 లక్షలతో మొదలైన నా జర్నీ రూ.2500 కోట్లకు చేరింది..' అంటూ చివరి డైలాగ్‌తో సినిమా మీద అంచనాలు పెంచేశారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఫిబ్రవరి 2న గ్రాండ్‌గా విడుదల కానుంది.



## మరో 200 రోజుల్లో 'పుష్ప' గాడి రూల్



టాలీవుడ్‌లో రాబోతున్న మోస్ట్ అవెయిటెడ్ సినిమాల్లో ఒకటి 'పుష్ప.. ది రూల్' సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కి బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచిన పుష్ప.. ది రైజ్‌కు సీక్వెల్‌గా వస్తున్న ఈ మూవీలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్పరాజ్‌గా మరోసారి ఎంటర్‌టైన్ చేసేందుకు రెడీ అవుతున్నాడు. ఇండిపెండెన్స్ డే సందర్భంగా ఆగస్టు 15న విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించేశారు మేకర్స్. ఈ సందర్భంగా పుష్ప రాజ్ తన రూల్‌ను ప్రారంభించడానికి ఇంకా 200 రోజులు మిగిలి ఉందంటూ మేకర్స్ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇక ఈ పోస్టర్‌లో ఒక కొండపై పులి కనిపిస్తున్నట్లు ఉంది. కాగా ప్రస్తుతం ఈ పోస్టర్ నెట్టింట వైరల్‌గా మారింది. పుష్ప.. ది రూల్ కోసం రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ నుంచి ఫస్ట్ పార్టును మించిపోయే మరో చార్ట్ బస్టర్ ఆల్బమ్ రాబోతుందని ఇన్‌సైడ్ టాక్. ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తోంది. ఫస్ట్ పార్టులో శ్రీవల్లిగా నటించిన కన్నడ సోయగం రష్మిక మందన్నా సీక్వెల్‌లో మరోసారి ఫీ మేల్ లీడ్ రోల్‌లో కనిపించనుంది.




## దేవర వచ్చేది అప్పుడేనా?

ఎన్టీఆర్ 'దేవర' రిలీజ్ డేట్ విషయం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్‌టాపిక్‌గా మారింది. కొరటాల శివ దర్శకత్వంలో పాన్ ఇండియా స్థాయిలో భారీ హంగులతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇటీవల విడుదల చేసిన ఫస్ట్‌గ్లింప్స్‌తో సినిమాపై అంచనాలు మరింతగా పెరిగాయి. విజువల్స్ అత్యున్నత ప్రమాణాలతో కనిపించాయి. రెండు భాగాలుగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్న విషయం తెలిసిందే. ముందుగా ప్రకటించిన తేదీ ప్రకారం తొలి భాగం ఏప్రిల్ 5న విడుదల కావాల్సి ఉంది. అయితే ప్రతినాయకుడిగా నటిస్తున్న సైఫ్‌అలీఖాన్ ఇటీవల ప్రమాదానికి గురై శస్త్ర చికిత్స చేయించుకోవడం, గ్రాఫిక్స్ కోసం మరింత సమయం పట్టే అవకాశం ఉండటంతో ఈ సినిమా విడుదల వాయిదా పడనుందనే వార్తలొస్తున్నాయి. ఈ నేపథ్యంలో 'దేవర' విడుదల ఎప్పుడనే విషయం అభిమానుల్లో ఉత్సుకతను పెంచుతున్నది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా దసరా బరిలో విడుదల కాబోతున్నదని తెలిసింది. అయితే రిలీజ్ డేట్ విషయంలో ఇప్పుడొస్తున్న వార్తలన్నీ కేవలం ఊహాగానాలేనని, చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటనతోనే స్పష్టత వస్తుందంటున్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038